"బాణం" మార్క్ కర్పూరం బిళ్లలు
మరియు
"రెయిన్ బో" "RAINBOW" అతి సువాసన గల అగరు బత్తీలు
ఎల్లప్పుడు వాడండి.
Manufactured by :
ANUPAMA INDUSTRIES
12-14 Kazi Sayed St., Bombay-9

ఆంధ్రపత్రిక

Regd. No B. 404 FOUNDER LENODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 68

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor


ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్ పాత రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 7-6-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

రూపాయి విలువ తగ్గించటానికి విదేశీ ఒత్తిడి కారణంకాదు

ఆర్థికమంత్రి స్పష్టీకరణ: "దేశపరిస్థితులదృష్ట్యా నిర్ణయం అనివార్యం"

ధరల పెరుగుదల నిరోధానికి చర్యలు గైకొంటామని శచీన్ చౌధురి హామీ

దేశీయ ఉత్పత్తుల విషయంలో రూపాయి కొనుగోలుశక్తి తగ్గదని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 6:

రూపాయి విలువ తగ్గించటానికి విదేశీ ఒత్తిడి కారణం కాదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి నేడు స్పష్టీకరించారు.

ఎంతో జాగ్రత్తగా యోచించిన పిమ్మటనే రూపాయి విలువ తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం గైకొన్నదని ఆయన వివరించారు.

రూపాయి విలువను రక్షించకపోవటమంటే దేశ గౌరవాన్ని పరిరక్షించక పోవటమనిభావించ వలదని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు

ఈ విషయంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి నలహా విమాలేదని తాను అనటంలేదని, అయితే "ఫలానా" పరిమితి మేరకు రూపాయి విలువ తగ్గించితీరాలని వారుఆ లేదు." అని ఆయన పేర్కొన్నారు. భారత రూపాయి విలువ తగ్గించకపోతే తాము ఫలానా విధంగా చేస్తామని కాని, చెయ్యబోమని కాని అంతర్జాతీయ ద్రవ్యనిధి "శ్రీముఖం" పంపనూ లేదని కూడా ఆయన అన్నారు.

"తగినంతగా దీర్ఘకాలం వేచి ఉన్న అనంతరం" ఈ క్షణంలో భారత ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొనక పోయి ఉంటే "దిగుమతులవేవే ఉండని స్థితి నిర్మదేది" అని "నిరుద్యోగం వ్యాపించ గలదన్న భయం నిజమై ఉండేది" అని ఆర్థిక మంత్రి వివరించారు.

దేశంలోనే తయారయ్యే వస్తువుల ధరల్లో ఎట్టి పెరుగుదల అయినా, 'పూర్తిగా, నిర్దేశకం, ఆర్థిక పరిస్థితులతో ప్రమేయం లేనట్టిది'గా ఉండ గలదని ఆయన అన్నారు. దిగుమతి చేసుకొనే ఆహారం, ఎరువులు, కిరోసిన్, నూనె గింజలు వంటి అత్యావశ్యక వస్తువులకు సబ్సిడీల ద్వారా ధరల స్థాయిని స్థిరపరచాలన్న ప్రభుత్వం దృఢంగా సంకల్పించిందని ఆయన పునరుద్ఘాటించారు.

కాకమానెల అధిక ధరలను ప్రస్తావిస్తూ, వంట నూనెల ఉత్పత్తికై కొబ్బరి పాయా చిక్కుడు, పొద్దుతిరుగుడు పూల గింజల వంటి నూనె గింజలను దిగుమతి చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

నేడు మధ్యాహ్నం పలువురు పత్రికా ప్రతినిధులతో క్రిక్కిరిసిన గోష్ఠిలో మాట్లాడుతూ ఆర్థిక మంత్రి రూపాయి విలువ తగ్గించాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని సమర్థించుకొంటూ ఈ వివరాలు తెలిపారు.

దిగుమతులపై నిర్బంధాలు సడలించే చర్యలను పక్షం రోజులలోగా ప్రకటించటం జరుగుతుందని ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధురి, ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి, శ్రీ భూతలింగం ఇరువురూ పేర్కొన్నారు.

"పరిపాలనా సంబంధమైన చిక్కులు లేకుండా, ఇతోధికంగా వాడకం దారులకు దిగుమతి లైసెన్సులు లభించ చేయాలని సంకల్పించాము. అంత మాత్రాన ఈ సడలింపు దిగుమతులకు కూడా పర్తిస్తుందని భావించరాదు." అని ఆయన వివరించారు.

ధరలపై రూపాయి విలువ తగ్గింపు వల్ల కలిగే ప్రభావం గురించిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ "మనమేదైనా చర్య గైకొనేటప్పుడు దానివల్ల కలిగే అసంఖ్యాక పరిణామాలను వూహించజాలము. ఏదైనా సందర్భంలో దానివల్ల దుష్ఫలితాలు కలిగితే వానిని చక్కబరచటానికి చర్యలు గైకొనవలసి ఉంటుంది" అని ఆయన అన్నారు.

దేశంలోని తయారయిన వస్తువుల విషయంలో రూపాయి కొనుగోలు శక్తి ఏ విధంగాను తగ్గబోదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. విదేశి వస్తువుల కొనుగోలు సందర్భంలో మాత్రమే రూపాయి విలువ తగ్గుతుంది. మన దేశంలో తయారయ్యే వస్తువులలో విదేశి పదార్థాల ఉపయోగం మేరకు వాటి ధరలు పెరగవచ్చు" అని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కారణాలు వివరిస్తూ ఆయన యిలా అన్నారు: "దేశంలో ఆర్థిక పోకడలను గురించి కొంత కాలంగా ఆందోళన చెందుతూ వచ్చాము.

"గత పది సంవత్సరాలుగా మనదిగుమతులు క్షీణిస్తూ వచ్చాయి. ఎగుమతులకు ఉద్దేశించిన మన వస్తువుల ధరలు ప్రపంచ మార్కెట్‌లో పోటీకి తట్టుకోలేనంతగా పెరిగాయి. అందుచేత ఎగుమతులకు దోహదం చేసే మార్గాలను గురించి యోచించ వలసివచ్చింది. 1965 సంవత్సరారంభం నుంచి ఎగుమతి వన్ను రాయితీలు, దిగుమతి లైసెన్స్‌ల వంటి నడుపాయాల ద్వారా ఎగుమతులు పెంపొందించే చర్యల వూపందుకోవటం ధరల పెరుగుదల కృషి ప్రారంభమైనది. దానితో పాటు దేశం స్వయం సమృద్ధం కావాలని కూడా ప్రభుత్వం కాంక్షించింది. వీలైనంత వరకు దిగుమతులను తగ్గించి, నిర్దిష్టమైన కొన్ని వస్తువుల దిగుమతికే అనుమతించాలని ప్రభుత్వం యత్నించింది."

రిజర్వుబ్యాంకు గవర్నర్ వివరణ

కలకత్తా, జూన్ 6—మన ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేసే కృషిలో రూపాయి విలువ తగ్గింపు అనేది ప్రభుత్వ చర్య మాత్రమేనని రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నేడిక్కడ అన్నారు.

"మన ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేసేందుకు, భవిష్యదభివృద్ధి సాధ్యమవ్వడానికి స్థితి కల్పించటానికి మనం శాయశక్తులా కృషి

(మిగతా 2 వ పేజీలో)

పాకిస్తాన్ రూపాయి విలువ తగ్గదు

రావల్పిండి, జూన్ 6: రూపాయి విలువను భారత్ నిన్న తగ్గించినప్పటికి పాకిస్తాన్ రూపాయిమారకం విలువ డాలరుకి రు 4.76 వంతునే మార్పులేకుండా కొనసాగుతుందని పాక్ జాతీయ శాసనసభలో ఆర్థిక మంత్రి మ. మద్‌సోయెబ్ నేడు ప్రకటించారు.

పాక్ మంత్రివర్గం ఈవిధంగా నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు.

భారత్ రూపాయి విలువను తగ్గించటం సంభవమని గుర్తించి పాక్ ప్రభుత్వం కొంత కాలంగాపరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూనే వచ్చిందని ఆయన అన్నారు.

భారత్ జనవరి ఎగుమతి ధరలు 36.5 శాతం తక్కువగా ఉంటాయని గమనక విదేశి మార్కెట్లలో పోటీ నెదుర్కొనవలసివుంటుందని పాకిస్తాని ఎగుమతిదారులు ఆందోళన చెందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాకిస్తానీ ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించే చర్యలు గైకొనగలదని పరిశీలకులు భావిస్తున్నారు.



భారత్, ఇరాక్ దేశాలమధ్య వాణిజ్యం విషయమై గత వారంలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంలో యీ చర్చలకు సంబంధించిన ప్రకటనపై ఇరాక్ ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ అశి సయ్యద్ ఆలీ హసన్‌షాకీ, భారత విదేశీ వాణిజ్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. ఛస్‌లు యీ నెల 2 న సంతకాలు చేస్తున్న దృశ్యం.

దిగుమతులపై ఆధారపడే పెక్కు పరిశ్రమలు మూతపడే ప్రమాదం

రూపాయి విలువ తగ్గింపుపట్ల దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక వర్గాల ఆందోళన: ధరలుకూడా పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 6:

రూపాయి మారకం విలువను తగ్గిస్తూ భారతి ప్రభుత్వం తీసుకొన్న చర్యపట్ల దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వాణిజ్య, పారిశ్రామిక వర్గాలవారు ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తం చేశారు

ప్రస్తుత ఆర్థిక సంక్షోభం తీవ్రతరంకావడానికి ఈ దర్యదోహదమిస్తుందని, దిగుమతులపై ఆధారపడే పెద్ద, చిన్న పరిశ్రమలు మూతపడడానికి దారితీస్తుందని వారు అన్నారు.

రూపాయి విలువను తగ్గించడంవల్ల ధరల పెరుగుదల అనివార్యమని ద్రవ్యోల్బణంకూడా అధికమవుతుందని భావిస్తున్నారు ప్రభుత్వంపట్ల ప్రజలకున్న విశ్వాసం దెబ్బతింటుందని కొంత మంది కాంగ్రెసు నాయకులు పేర్కొన్నారు.

రూపాయి మారకం విలువను తగ్గించడంవల్ల జాతీయంగాను, అంతర్జాతీయంగాను దుష్ఫలితాలు ఉంటాయని, అంతే కాకుండా రూపాయి విలువను తగ్గించబోమని ప్రభుత్వం ఇటీవల వాగ్దానం చేసి కూడా ఇప్పుడీ చర్యను తీసుకొనడంతో ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం సడలే ప్రమాదం ఉన్నదని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న బొంబాయిలో తీస్తుందని, మన ముడిసరుకులను సంపన్న దేశాలు చవకగా కొనుగోలు చేయడానికి వీలుపుతుందని ఆయన చెప్పారు.

ప్రపంచ బ్యాంకీ, అంతర్జాతీయ ద్రవ్య నిధి వత్తిడి కారణంగా ప్రభుత్వం ఈ చర్యను తీసుకొన్నట్లు కన్పిస్తున్నదని ఆయన అన్నారు.

రాజాజీ విమర్శ

మద్రాసు, జూన్ 6: స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలచారి ఇలా ప్రకటించారు. గత 15 సంవత్సరాలుగా జరిగిన అస్తవ్యస్తమైన పరిపాలనా ఫలితంగానే రూపాయి విలువ తగ్గింపు సంభవించింది. ఇందుకు ఎవరూ ఏమీ చేయజాలరు. మన రూపాయికి గల నిజమైన విలువనుతగ్గించడం శుభదాయకంకాదు. ఈ అస్తవ్యస్త పాలనకు 1967లో తప్పనిసరిగా స్వస్తి చెప్పాలి. ఇంతకాలంగా ఈ దుష్పరిపాలనను అనుమతించినవారికి

(మిగతా 6 వ పేజీలో)

విదేశాలలో మన బురుణాలు పెరగ గలవని కూడా ఆయన అన్నారు.

"దీనిని పూర్తిగా ఆర్థిక సంబంధమైన సర్దుబాట్ల సమస్యగానే పరిగణించడానికి వీలులేదు. దీనివల్ల సాంఘికమైన, నైతికమైన దుష్ఫలితాలూ ఉంటాయి. ముఖ్యంగా ప్రజల మనోనిబ్బరాన్ని ఇది దెబ్బ తీస్తుంది."

'అనవసరమైన చర్య'

శ్రీ బజాజ్ వ్యాఖ్య

మహారాష్ట్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ బజాజ్ ఒక ప్రకటన చేస్తూ రూపాయి విలువను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య అనవసరమైనదన్నారు.

రూపాయి విలువను తగ్గించబోమని ఆర్థిక, ప్రణాళికా శాఖా మంత్రులు యిద్దరు కూడా పార్లమెంటులో హామీ నివ్వాలని, రూపాయి విలువను తగ్గించడం అనవసరమని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ప్రస్తుతం తీసుకొన్న చర్యవల్ల ధరలు పెరగ గలవని, ప్రపంచ బ్యాంకు ఒత్తిడిమీదే ఈ చర్యను తీసుకొన్నట్లు కన్పిస్తున్నదని ఆయన అన్నారు.

'ధరలు పెరుగుతాయి'

నారాయణలేవాలా ప్రకటన

భారతీయ వర్తక మండలి మాజీ అధ్యక్షుడు శ్రీ పి. ఏ. నారాయణలేవాలా మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొన్న చర్య దేశానికి ఏ మాత్రం సహాయకారికా కాబోదన్నారు. కాగా దేశంలో ధరలు పెరగడానికి అది దారి కలుస్తారు. తిరిగి 14 న ఆయన హైదరాబాదు తిరిగి వస్తారు.

"శాసనసభ కాంగ్రెస్ పక్షంవారి విశ్వాస

మిగతా 2 వ పేజీలో)

శాసనమండలికి కాంగ్రెస్ అభ్యర్థులు

శాసనసభనుంచి 7 గురికి టిక్కెట్లు: నేడే రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 6:

శాసనసభ నియోజక వర్గంనుంచి శాసనమండలికి కాంగ్రెస్ పార్టీ 7 గురు అభ్యర్థులను నిలబెట్టే అవకాశం కలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది శాసనమండలిలో ప్రస్తుతం ఖాళీగావున్న 11 సీట్లకు త్వరలో ఎన్నికలు జరుగనున్నవి.

అభ్యర్థులను ఎన్నిక చేసేందుకు, ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం రేపు సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నివాసంలోసమావేశం కానున్నది. ఇటీవల కాంగ్రెస్‌లో చేరినయున్నై ఆల్ ఇండియా ఫ్రంట్ సభ్యులు పూర్తిమద్దతుకు హామీ ఇచ్చినట్లయితే పార్టీ ఎనిమిదవఅభ్యర్థినికూడా నిలబెట్టవచ్చును. యున్నై ఆల్ ఇండియా ఫ్రంట్ సభ్యులకు కాంగ్రెస్‌లో అనుబంధ సభ్యత్వంమాత్రమే లభ్యమవుతుంది. వారికి పూర్తి సభ్యత్వం యిచ్చేటానికి శ్రీ కామరాజ్ నిరాకరించినందున వారు యిప్పుడు అసంతృప్తులై ఉన్నారు.

కర్నూలు స్థానిక అధికారుల నియోజక వర్గం నుంచి పోటీ చేయటానికి యిద్దరిలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఎన్నికచేయగా ఆ తర్వాత విరమించుకొన్న శ్రీ వంకిటేగేకు, శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీలో ఒక స్థానం యిస్తామని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది. కీర్తిశేషులైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సతీమణి శ్రీమతి అన్నపూర్ణమ్మకూడా శాసన మండలికి పోటీ

(మిగతా 6 వ పేజీలో)

12 న ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

ప్రధాన మంత్రి ఆహ్వానం: రాష్ట్ర సమస్యలపై చర్చలు జరిగే సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 6

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానంపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు జూన్ 12 న విమానంలో ఢిల్లీ వెళుతున్నారు. ఆయన 13 న ఢిల్లీలో వుంటారు.

రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను గురించి ముఖ్యమంత్రి అక్కడ శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చిస్తారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజును కూడా ఆయన

స్వార్థబుద్ధితో రాష్ట్ర ఐక్యతచెరి పయత్నం

ఆంధ్రప్రదేశ్‌కు తీరని అరిష్టదాయకమని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) దేవరకొండ, జూన్ 6:

ఆంధ్రప్రదేశ్ అనగానే ఐక్యత అనే భావం యావత్ దేశంలో ఏర్పడింది ఎవరికైనో ఈర్ష్యతోగానీ, ద్వేషంతోగానీ, స్వార్థప్రయోజనాలకోసంగానీ, ఈభావాన్ని వదిగొట్టే ప్రయత్నం చేస్తే ఆంధ్రదేశానికే తీరని అరిష్టతవస్తుంది" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ వాదులకు గట్టి హెచ్చరిక చేశారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తాను జరిపే కృషిలో తనపై సంపూర్ణ విశ్వాసాన్ని ఉంచి పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సభకు రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్‌మంత్రి శ్రీ తానేటి వీరరాఘవులు అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య, నల్గొండజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ శంకరరావు ప్రభృతులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

సుమారు పదివేల మంది హాజరైన ఈ బహిరంగ సభలో రాష్ట్ర కాంగ్రెస్ వాదులలో ఐక్యతను గూర్చి ముఖ్యమంత్రి పలుసార్లు ప్రస్తావించారు. ఐక్యతను చెడగొట్టే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా గర్హించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యిలా అన్నారు: "నేను ముఖ్యమంత్రిఅయిన తరువాత రెండేరెండు లక్ష్యాలు పెట్టుకున్నాను. ఆంధ్రప్రదేశ్ పురోగతిని సాధించాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి ముందు జరగాలి. అప్పుడు యితర సమస్యను పరిష్కరించుకోవటం కష్టంకాదు."

"రాష్ట్ర స్థాయి పెరగాలంటే కాంగ్రెసు కార్యకర్తలు తదితరులలో సమైక్యత పెరగాలి. నేను దీనికొరకు గట్టి కృషి చేస్తున్నాను. అది కొనసాగుతుంది కూడా."

"నా సహచరులు అనేక మంది సంపూర్ణ సహకారం, విశ్వాసం నాకు లభింపజేస్తే ఏదైనా సాధ్యమవుతుంది. రాష్ట్రానికి ఏదైనా మేలు జరగాలంటే బ్రహ్మానందరెడ్డి, రాఘవులు ప్రజ్ఞకాదు. మన ఐక్యతయే సాధనం."

వచ్చే ఎన్నికలను గూర్చి తాను యిప్పుడే ప్రసంగించ బోవటంలేదని చెబుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి యిలా అన్నారు: "ఎన్నికలు యింకా ఏడెనిమిది నెలలు ఉన్నాయి. ఈలోపున తిట్టే వారిని విమర్శించేవారిని రానివ్వండి. చూద్దాం."

"ఏ నాయకత్వం, ఏ పార్టీ మీ అందరి అచంచల విశ్వాసాన్ని సంపాదించుకున్నదో దానిని గూర్చి నేను చేరుగా చెప్పనక్కరలేదు."

"ముఖ్య మంత్రిగా బ్రహ్మానందరెడ్డి ఉండాలా, మరెవరు ఉండాలి అన్న విషయం మీ చేతులలో ఉన్నది. మీరే ఆ నిర్ణయాధికారులు ఉన్నాయి."

"బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిఅయ్యాడు రాఘవులు మంత్రి అయ్యాడు. కొండయ్య ఎం. ఎల్. ఎ. అయినాడు. అలా అని వీరే శాశ్వతంగా ఉంటారని ఏమీలేదు." అని చెబుతూ "ఎవరి మీద నోరు పారేసుకుండా మసలుకోవాలి. ఆటువంటి వాతావరణం మనం సృష్టించుకోవాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

ఏ పార్టీని, ఏ నాయకుని ఎన్నుకోవాలనే హక్కు ప్రజలకు ఉండదనీ, చదువుకున్నవాడు రావాలా, చదువుకోని వాడు రావాలా అనేది నిర్ణయించుకోవలసింది ప్రజలేనని, ముఖ్యమంత్రి ఎవరు కావాలి అనే విషయం చెప్పిన సందర్భంలో ఆయన అన్నారు.

యువ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ ధ్యేయాలను, నిజమైన విషయాలను, ఆశయాలను మధ్య పెట్టకుండా, వారికి తెలియజేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు కష్టపడి సంపాదించిన స్వరాజ్యాన్ని సురాజ్యంగా ప్రజలకు మంచిని చేకూర్చే రాజ్యంగా మార్చుకునేందుకు కాంగ్రెస్ వారు త్రాక్కవలసిన సంధా ఏమిటో అలోచించుకుని, ఆ వాతావరణాన్ని, ఆ మార్గాలను సృష్టించుకోవాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కమ్యూనిస్టులను గూర్చి ప్రస్తావిస్తూ, దేశంలో కాంగ్రెస్‌ను వోడించేది శేషయినా, ప్రజలను భయపెట్టి, రెచ్చగొట్టే కార్యక్రమాలకు వారు దిగుతున్నారని, ఈ చర్యలు వారికే తీరని ప్రమాదాన్ని తెచ్చిపెట్టగలవని, ముఖ్యమంత్రి కమ్యూనిస్టులకు గట్టిగా హెచ్చరించారు. "ఈ దుష్ట కార్యక్రమాలలో పాల్గొంటూ, అనలే బాధపడుతున్న ప్రజలను మరింత బాధించవద్దు" అని ముఖ్యమంత్రి వారిని కోరారు.

స్వరాజ్య సముపార్జనానంతరం నేటివరకు జరిగిన కృషిని, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, దేశంలో నేడు కుదురుగట్టి ఉన్న దారిద్ర్యం పోవాలంటే నోటి మాట కాదని ఆయన అన్నారు. మూడు ప్రణాళికలకూ 20 వేల కోట్లు ఖర్చు పెట్టటం జరిగిందనీ, నాలుగవ ప్రణాళికలో గతంలో ఎంత ఖర్చు పెట్టామో అంతకంటే ఒకటి రెండు వేల కోట్లు ఎక్కువయే ఖర్చు పెట్టాలని తలంపుతోనే ఆ ప్రణాళికను రూపొందించారని, మళ్లీ అయిదవ ప్రణాళికలో ఇంతకు రెండింతలు ఖర్చుపెడితే దేశంలో ఉన్న బాధలు కొంత వరకైనా తీరుతాయనే విశ్వాసం తమకు ఉన్నదనీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

"మంత్రులతో తీరే సమస్యలు కావు. కాంగ్రెస్‌పైన శ్రద్ధ్యలో ఎవరో కుట్రపన్నగాలు చేసినంత వల్ల ప్రయోజనం ఏమీ లేదు. చెప్పడం సులభమే. దీనిని అంతా

(మిగతా 2 వ పేజీలో)

చండీఘర్‌లో భూకంపం

చండీఘర్, జూన్ 6: చిన్న చిన్న ప్రకంపనలు మొదలు పెద్ద ప్రకంపనల వరకూ అనేక పర్యాయాలు చండీఘర్‌లో నేడు భూకంపం సంభవించింది.

మధ్యాహ్నం 1 గంట 19 నిల మరియు 1.21 నిల మధ్య యీ భూకంపాలు సంభవించాయి.

పంజాబ్ సచివాలయం భవనంలోని చివరి రెండు అంతస్తులు యీ కంపానికి గజగజలాడాయి. ఈ భవనం 8 అంతస్తులుకలది.

భారత్, పాకిస్తాన్‌లకు ఇతోధిక సహాయం

అమెరికా ప్రభుత్వం జాగరూకత

వాషింగ్టన్, జూన్ 6:

భారత్, పాకిస్తాన్‌లకు అవసరమైన విదేశ మారకద్రవ్యం సహాయాన్ని పెంచి ఎత్తున పునరుద్ధరించడంపట్ల జాన్సన్ ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయంలో అమెరికా ప్రభుత్వం ఎలాంటి చర్యను తీసుకొన్నా, భారత్ పాకిస్తాన్‌లు రెండూ కూడా సహకార, ఆర్థిక సంబంధాలను పెంపొందించుకొనడం ద్వారా తమ సహాయాన్ని ఇతోధికంగా వినియోగించుకొనాలన్న అభిలాషతో వ్యవహరిస్తుందనడం నిస్సంశయమని వాషింగ్టన్ పోస్టు పత్రిక తెలియ జేసింది.

బ్రహ్మపుత్ర వదీలోయ సమగ్రాభివృద్ధిని, ఆయా దేశాల భూభాగాల గుండా సరకుల రవాణా జరపడానికి వరస్పరం ఏర్పాటు చేసుకొన్న మార్గాలను పత్రిక ఈ పంథ లోనే పేర్కొంటూ పరిచయించింది.

ప్రాంతీయ దుర్భిక్షం అవసరమని ప్రపంచ బ్యాంకీ, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలు పేర్కొన్నాయని, భారత పాకిస్తాన్‌ల మధ్య ఈసారి జరిగే మంత్రివర్గ స్థాయీ సమావేశంలో ఇది సముచితమైన అజెండా కావచ్చునని పత్రిక వివరించింది.

పాకిస్తాన్‌లో వాణిజ్యంపై గల నిషేధాన్ని భారత ప్రభుత్వం ఇటీవల తొలగించడం, పౌర విమానయానాన్ని పునరుద్ధరించాలని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతిపాదించడం కొత్త మంత్రివర్గ స్థాయీ సమావేశానికి ముందుగా జరిగే ప్రయత్నంలో ఒక భాగమే నని పత్రిక వ్రాసింది.

S. K. B. R. కళాశాల, అమలాపురం

1966 జూన్ 16 వుః ప్రారంభం

ఈ క్రింది కోర్సులలో విద్యాబోధన గరువబడును.

1. ప్రీ యూనివర్సిటి.
2. మూడు యేండ్ల డిగ్రీకోర్సు—బి. ఎ., బి. ఎస్‌సి., మరియు బి. కామ్ అనుమతించిన అన్ని ముఖ్య కాంబినేషనులు ఇవ్వబడును.

దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టసులకై ఒక రూపాయి నగదుగా లేక మనిఆర్డరు ద్వారా వెల్లించి ప్రిన్సిపాల్ వారికి దరఖాస్తు చేసి పొందవచ్చును.

అమలాపురం, తే. 3—6—66 } కె. వి. వి. సుబ్బరాజు, ప్రిన్సిపాల్.

ఆంధ్రా యూనివర్శిటీ
జె. వి. డి. కాలేజి ఆఫ్ సైన్సు & టెక్నాలజీ
నోటిఫికేషన్

ఈ ఇన్‌స్టిట్యూషన్‌లో గలబి టెక్ మరియు బి. ఫార్మ్ "డిగ్రీ కోర్సులకు" ఇతర రాష్ట్రములవిద్యార్థులకుసీట్లు కేటాయింపు విషయమై

ఈ ఇన్‌స్టిట్యూషన్‌లో గల వివిధ కోర్సులలో ప్రవేశించుటకుప్రిన్సిపాల్, ఆంధ్రయూనివర్సిటికాలేజెస్, వాల్తేరు వారికి ఒక రూపాయి చెల్లించిన మీదట సన్నయి చేయబడు నిర్ణీత ఫారములలోదరఖాస్తులు పంపవలెను. ఈ దరఖాస్తులను 25 జూన్ 1966 తేది వరకు అందుకొనబడును. ఈ ఇన్‌స్టిట్యూషన్‌లో ఇతర రాష్ట్రముల విద్యార్థులకు బదు ఏండ్ల ఇంటెగ్రేటెడ్ బి.టెక్ కెమికల్ ఇంజనీరింగ్ కోర్సుయొక్క మొదటి యేడాదిలోను, 4 ఏండ్ల ఇంటెగ్రేటెడ్ బి.ఫార్మ్ డిగ్రీ కోర్సుల యొక్క మొదటి యేడాదిలోను కేటాయింపబడిన సీట్ల వివరములు ఈ క్రింద తెలుపబడియున్నవి.

1. 5 యేండ్ల ఇంటెగ్రేటెడ్ బి.టెక్ కెమికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సు యొక్క మొదటి యేడాదిలో:—

రాష్ట్రము	సీట్ల సంఖ్య
బీహార్	— 2
ఒరిస్సా	— 2
మద్రాసు	— 1
ఇతరరాష్ట్రములు	— 1

2. 4 యేండ్ల ఇంటెగ్రేటెడ్ బి.ఫార్మ్ డిగ్రీకోర్సుయొక్క మొదటి యేడాదిలో: ఆరు (6) సీట్లు ఈ క్రింది రాష్ట్రముల వుంటికి కలిపి కేటాయింపబడినవి :—అస్సాం, పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, మైసూర్,జమ్ము అండ్ కాశ్మీర్ యూనియన్ టెరిటరీస్.

(i) ఫస్ట్ బి.టెక్ కెమికల్ ఇంజనీరింగ్, ప్రీ యూనివర్సిటీ/హైయ్యర్ సెకండరీ ఎగ్జామినేషన్ లేక వీనికి సమానముగా గుర్తింపబడినఇతరపరీక్షలందు, పార్ట్—III నందు అప్లయిడ్ సబ్జక్టుగా లెక్కలు, ఫిజికల్ సైన్సులలో I లేక II క్లాస్‌లో పరీక్ష కావలెను. లేక పై పరీక్షలలో మొదటి దఫాలోనే కనీసము ఫిజికల్ సైన్సునందు డిస్టింక్షన్‌తో పాస్ కావలెను. ఈ కోర్సు కాలపరిమితి ఐయిదు యేండ్లు.

(ii) ఆరుగు యేండ్ల ఇంటెగ్రేటెడ్ బి.ఫార్మ్ డిగ్రీ కోర్సు మొదటి యేడాది: ప్రీ యూనివర్సిటీ/హైయర్ సెకండరీ ఎగ్జామినేషన్ లేక వీనికి సమానముగా గుర్తింపబడిన మరి ఇతర పరీక్షయందు గాని ఫిజిక్స్ సైన్సు ఒక అప్లయిడ్ సబ్జక్టుగాను, బయాలజికల్ సైన్సు రెండవ అప్లయిడ్ సబ్జక్టుగా తీసుకొని I లేక II క్లాసులో పరీక్ష కావలెను. లేక పై పరీక్షలలో మొదటి దఫాలోనే కనీసము ఫిజికల్ సైన్సునందు డిస్టింక్షన్‌తో పాస్ కావలెను.

(iii) బి.టెక్ మరియు బి.ఫార్మ్ డిగ్రీ కోర్సులు ఒక్కొక్క దానిలో పారిశ్రామిక సంస్థ యొక్క అభ్యర్థుల కొరకు రెండేసి సీట్లు కేటాయింపబడినవి. ఈ సీట్లకు, పారిశ్రామిక సంస్థల నుండి పూర్తిగా మెరిట్‌ననుసరించి ఎన్నుకొనబడును.

యే రాష్ట్రము నుండి గాని తగిన అర్హతలు గలవారు కేటాయింపబడిన సీట్లకు రాని యెడల, ఆ రాష్ట్రమునకు సంబంధించిన సీట్లను సమీప ప్రాంతముల విద్యార్థులకు ఇవ్వబడును.

ప్రవేశమునకు సంబంధించిన దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టు సమస్తయిచేయుటకొరకు ప్రిన్సిపాల్ (అధికార హోదాకు మాత్రమే) ఆంధ్ర యూనివర్సిటీ కాలేజెస్, వాల్తేరువారికి, ఈ క్రింద వివరించిన వాటిని జతపరిచి పంపుతూ అర్జీ వ్రాసుకొనవలెను.

(1) స్వంత అడ్రసు, 20 పైసలుస్టాంపు గల 10"x4" పైజా కవరు.

(ii) ఒకరూపాయి విలువ గల పోస్టలు అర్జీరు (ఒకరూపాయి మాత్రము)దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టసు ఖరీదుకు గాను ప్రిన్సిపాల్, ఏ. యు. కాలేజెస్, వాల్తేరు వారి పేరులో వాల్తేరు, పోస్టు ఆఫీసు నందు చెల్లింపబడునట్లు పంపవలెను. మే 1వ తేదీ తరువాత తీసిన పోస్టలు అర్జీలే ఉపయోగించవలెను.అంతకుముందు తీయబడి, ముద్రవేయబడిన పోస్టలు అర్జీరు నిరాకరింపబడును. మరియు పోస్టల్ అర్జీరు మీద ఎట్టి సవరణలు, మార్పులు ఉండరాదు. పైన తెల్పిన రెండు అయిటములు జతపరచకుండా దరఖాస్తు ఫారముల సన్నయికి పంపు అర్జీలు గమనింపబడవు. సరియైన అర్జీలు 1 జూన్, 1966 నుండి అందుకొనబడును. అభ్యర్థి ప్రవేశింపతలంచిన కోర్సు పేరు స్పష్టముగా తన అర్జీలో తెలుపవలెను.

ఆర్. రామనాథం
ప్రిన్సిపాల్, ఆంధ్రయూనివర్సిటీ కాలేజెస్, వాల్తేరు

వియత్నాంలో శాంతి సాధన ప్రయత్నం

—సింహళ ప్రధాని పథకం

కొలంబో, జూన్ 5— వియత్నాంలో శాంతి సాధనకు ప్రయోగాత్మక చర్యలు తీసుకోవాలని సింహళప్రధాని డిడ్లీ సేనానాయకే తలపెట్టినట్లు, విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

ఈ తరుణంలో వివరాలు వెల్లడించడం భావ్యం కాదని ఆయన అన్నారు.

వియత్నాం సంఘర్షణ పరిష్కారంలో తోడ్పడడానికి ప్రాథమిక చర్యలను సింహళం తీసుకోవడం శ్రీ సేనానాయకే గతరాత్రి పార్లమెంటులో తెలిపారు. ఈ ప్రతిపాదన ఏమిటో సిలోన్ ప్రతినిధి తెలుపలేదుగానివే. 30 న అమెరికారాయబారితో సింహళ ప్రధాని సమావేశం జరిపినట్లు మాత్రం తెలియజేశారు.

వియత్నాం బవుల్లుసమస్యను మర్యాదపూర్వకంగా వ్యవహరించవలసిందిగా దక్షిణ వియత్నాం ప్రభుత్వాన్ని కోరవలసిందిగా అమెరికాకు సింహళప్రధాని విజ్ఞప్తి చేశారు.

న్యూయార్క్ టైమ్స్ సమర్థ

న్యూయార్క్,జూన్4:వియత్నాం అమెరికా విధానాన్ని విమర్శిస్తూ 6400 మంది సంతకాలతోఒక నివేదిక పత్రం నేడు న్యూయార్క్ టైమ్స్‌లోని మూడు పేజీలలో ప్రకటన రూపంలో పడింది.

మురుగు పారుదల పథకానికిఅప్పు: ఏలూరు మునిసిపాలిటీ అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 5 : మురుగునీటి పారుదల పథకానికై, రాష్ట్రనిధులనుంచి 1.30 లక్షల ఋణంఇవ్వవలసిందిగా ఏలూరు మున్సిపాలిటీ కోరింది.

విశాఖపట్నం మున్సిపాలిటీ తాటిపూడి రిజర్వాయర్‌పై ఖర్చుకోసం 138.760 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

శచీంద్రచౌధురి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

చేయాలనేది నమ్మకం'' అని ఆయన అన్నారు.

ప్రభుత్వం యీ చర్యలు తీసుకొంటున్న సమయంలో రెండుపెద్ద విపత్తులను ఎదుర్కొనవలసివచ్చింది. ఒకటి క్షామపరిస్థితి కారణంగా ఉత్పన్నమైన ఆహారక్లిష్ట స్థితి, రెండు పాకిస్తాన్ దురాక్రమణ. ఈ రెండు విపత్తులను ఎదుర్కొనేందుకై ప్రభుత్వం తన అందుబాటులోవున్న నిధులన్నింటిని సమీకరించవలసివచ్చింది.

పాకిస్తాన్ దురాక్రమణ సమయంలోనే విదేశీసహాయం కుంటువడింది. అయితే యీ సహాయంలో కొంత భాగం తిరిగి పొందుతున్నాము. ఆ సహాయం అంతా అందటం లేదు.

తాము ఆర్థికమంత్రివదవి స్వీకరించి నప్పటినుండి యీ సమస్య గురించి యోచిస్తూనే వున్నామని, రూపాయిమారకం విలువతగ్గించే విషయంలో కొంత పరిశీలన జరుపాలనే తాను మొదటి నుండి భావిస్తున్నామని శ్రీ చౌధురి అన్నారు.

గత సంవత్సరం అనేక తడవలు తాము విదేశాలకు వెళ్లామని అప్పుడు అధికారయుత మారకం రేటుకంటే ఎక్కువగానే డాలర్లకు, పౌనులకు రూపాయలు చెల్లింపబడుతుండటం తాము కనుగొన్నామని కేంద్ర ఆర్థిక మంత్రి అన్నారు. దీనికి కారణం వెతకటం అవసరం. భారతదేశంలో సరకులకు ఆవశ్యకత ఎక్కువైంది. ఆ కారణంచేత విదేశీ మారకానికి లోక్కిడి అధికమైనది అని ఆయన అన్నారు.

ఆర్థిక శాఖలోనూ, ప్రణాళిక సంఘంలోనూ కొందరు యితరులు ఒకరిద్దరు యీ విషయమై తమకు సలహా యిచ్చినప్పటికి తుది నిర్ణయాన్ని ప్రభుత్వమే తీసుకొనవలసి వున్నదని ఆర్థిక మంత్రి చెప్పారు.

సాంప్రదాయసిద్ధమైన జనపనార, తేయాకు, జనుము మొదలైన వ్యవసాయ పదార్థాలు యింతోధికంగా ఎగుమతి కాబడే అవకాశం లేదని ప్రభుత్వానికి తెలుసు. విశిష్టమైన కృషి జరిగినప్పటికీ పోయిన సంవత్సరం కంటే అధికంగానగాని, ఆ క్రిందటిసంవత్సరం కంటే అధికంగాగాని యీ వస్తువుల ఎగుమతుల్లో ప్రగతి సాధించలేదు.

తేయాకు, జనపనార, మొదలైనవాటి ఎగుమతులు హెచ్చింపబడాలంటే యింతోధికంగా ఎరువులు దిగుమతి చేసుకొనాలి. దీనికై విదేశీమారకం అవసరం. అందుచేత ఎంతవరకు సహాయ అందగలదో ప్రభుత్వం ప్రపంచబ్యాంకునుండి తెలుసుకొనవలసింది. ప్రధాని, ప్రణాళికామంత్రి, శ్రీ లలోక్ మెహతాలు గూడ అమెరికా సందర్శించారు.

అమెరికా తదితర మిత్రదేశాలకు చెందినంతవరకు పూర్తి సహాయం భారత్‌కు అందుతుందని అధ్యక్షుడు జాన్సన్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి హామీ యిచ్చారని శ్రీ చౌధురి పేర్కొన్నారు. భారతదేశం పుంజుకొనుచుండటంలో తమకు ఎట్టి అనుమానం లేదని గూడ వారు స్పష్టంగా ప్రధానికి చెప్పారని ఆయన అన్నారు.

సవరణ

జూన్ 6 వ తేదీ ''ఆంధ్రపత్రిక'' లో ''ఉపాధ్యాయుల కనీసవేతనం 100 ఉండాలి'' అన్న శీర్షిక, ''ఉద్యోగులతో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ హోదాలు తొలగాలి'' అన్న శీర్షిక లో వార్తలకు సరి మారుగా పడ్డాయి. పొరపాటు

"స్వయం సహాయం చర్యలు"

రూపాయి విలువ తగ్గింపుపై రిజర్వు బ్యాంకు ప్రతినిధుల వ్యాఖ్య

బొంబాయి, జూన్ 6 : రూపాయి విలువ తగ్గింపు 'స్వయం సహాయ' చర్య అనీ, విదేశీ సహాయం అవసరాలతో నిమిత్తం లేకుండా ఈ చర్య గైకొనవలసి వున్నదనీ, రిజర్వు బ్యాంకు ప్రతినిధులు నేడిక్కడ పత్రికాప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు. నిజానికి ఈ చర్యవల్ల విదేశీ సహాయంపై దేశం ఆధారపడటం తగ్గుతుందన్నారు.

ఎగుమతులవల్ల వచ్చే ఆదాయాలు, దిగుమతుల ఖర్చుకు ఋణాల చెల్లింపునకు సరిపోవటం లేదని రిజర్వుబ్యాంకు ప్రతినిధులు అన్నారు. ప్రపంచమార్కెట్లలో భారతీయ వస్తువులు పోటీకి నిలువజాలేందుకు వీలుగా దేశీయంగా ఉన్న ధరలు, విదేశాలలోవున్న ధరల మధ్య సర్దుబాటు చెయ్యడానికి ఈ చర్య అవసరమైనదని కూడా వారు అన్నారు.

ఆర్థిక సహకారం వినాశకరం

వావిలాల సమర్థ

విజయవాడ, జూన్ 6 : రూపాయి విలువ తగ్గింపు దేశపు ఆర్థికవ్యవస్థను నాశనం చేసి వేయగలదని, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడిక్కడ అన్నారు.

బ్రిటిష్, అమెరికన్ గుత్తదారులకు ఇప్పుడు మన ఆర్థికవ్యవస్థ సహాయకరం కాగలదని, దిగుమతి చేసుకునే వినియోగవస్తువుల ధరలు సరింత పెరిగి సామాన్యమానవుడి కష్టాలు పెరుగుతాయని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీలో విబంధరాజ్య సభకు నాసర్ సమ్మతి

కయిరో, జూన్ 6 : ఈ ఏడాది అక్టోబరు నెలలో న్యూఢిల్లీలో విబంధరాజ్య త్రియ అధినాయక సమావేశాన్ని జరపడానికి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ అంగీకరించారు.

అధ్యక్షుడు నాసర్‌తో నిన్న 75 నిముషాలసేపు చర్చలు జరిపిన భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు.

అధినాయక సభ అచ్చితంగా ఎప్పుడు జరిగేదీ కొలది రోజులలో నిర్ణయిస్తారని ఆయన చెప్పారు. అధినాయక సభ అక్టోబర్‌లో జరిగే అవకాశం కనిపిస్తోంది.

ఢిల్లీలో ఈ సభను జరపడానికి యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, ఈ వరకే అంగీకరించారు.

ఢిల్లీ రావడానికి అధ్యక్షుడు నాసర్ అంగీకరించినందువల్ల విదేశాంగ మంత్రుల సభ జరిగే అవకాశం లేదు.

విబంధవిధానం భవిష్యత్తు, ఆసియాలోని పరిస్థితి, చైనా, ఇండోనేసియా, వియత్నాం దేశాలలోని పరిస్థితులను గురించి శ్రీ సింగ్ నిన్న శ్రీ నాసర్‌తో చర్చించారు.

అంతకుముందు ఆయన ఉప ప్రధాని (విదేశవ్యవహారాల)డాక్టర్ మహమ్మద్ ఫవుజీని కలుసుకొన్నారు.

ముఖ్యమంత్రి హెచ్చరిక

(1వ పేజీ తరువాయి

గమనించండి'' అని కూడా ఆయన అన్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి జరిగేట్లు కార్యక్రమాలు రూపొందించుకోవాలనీ, ఉత్పత్తి పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలని, సబ్సిడీ బావులు మంజూరు చేస్తున్నామని, ఇతర పొకర్యాలు మరెన్నో కల్పించడం జరుగుతుందనీ, ఇటీవలనే బొంబాయిలో జరిగిన కాంగ్రెస్‌వర్గ సమావేశంలో రైతులను పంటలపై అప్పులివ్వాలని తీర్మానించామనీ, ఇతర దేశాల మందు బోలెట్టి 'హాకీయ్యండి' అనే పరిస్థితి లేకుండా చూడాలని, కాంగ్రెస్‌వారు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారనీ, ముఖ్యమంత్రి అన్నారు.

వీటన్నా లోపాలు ఎక్కడైనా ఉంటే, వ్యాయమైన విమర్శ చేయవచ్చునీ, వాటిని సరిదిద్దుకొన గలమనీ కూడా ఆయన చెప్పారు. వీటన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంగాకుండా వేరే ప్రభుత్వమో వస్తుందనే భయం, అనుమానం ఉండనక్కరలేదని, ప్రస్తుత ప్రభుత్వానికి నాయకత్వం వహించిన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని బలపర్చడం అవసరమనీ కూడా చెప్పారు.

—:o:—

ఆర్థిక మంత్రితో ప్రణాళికా సంఘం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 6 : వాలుగవ ప్రణాళిక విషయంపై చర్చలకుగాను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్రచౌధురితో ప్రణాళిక సంఘం నేడొక గంటసేపు సమావేశమైంది.

ప్రణాళికాశాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా, ప్రణాళికాసంఘంలోని యితర సభ్యులు సమావేశానికి హాజరైనారు.

ప్రణాళిక రూపకల్పనపై రూపాయి విలువ తగ్గింపు ప్రభావం పై [illegible] ప్పుడు పరిశీలన జరుగుతున్నది.

ధాన్యాల పంపిణీకి సరైన ఏర్పాట్లు

ఆహారధాన్యాల సలహాసంఘం ఏకాభిప్రాయం : కొరతప్రాంతాలలో లాభసంగా రేషనింగ్ అమలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6 : ఆహారధాన్యాల పంపిణీకి సక్రమమైన ఏర్పాట్లు జరిగినట్లయితే, పరిస్థితి చేయిజారిపోదని, రాష్ట్ర ఆహార సలహాసంఘం ప్రథమ సమావేశంలో సభ్యులు తమ ఏకాభిప్రాయాన్ని ప్రకటించారు.

[illegible] శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సంఘం నేటి సాయంత్రం యిక్కడ సమావేశమై రాష్ట్రంలోని ఆహారపరిస్థితిపై సాధారణ చర్చలు జరిపింది. కొరతజిల్లాలకు ఆహారధాన్యాల సప్లయికి, 70 వేల టన్నుల ఎగుమతికోటా తరలింపుకు జరిగిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి వివరించారు.

గ్రామాలలోనూ, పట్టణాలలోనూ కూడా లాంచనప్రాయమైన రేషనింగ్ అమలు చేయాలని కొరతజిల్లాల డైరెక్టర్లు నిర్ణయించారు. విశాఖపట్టణం జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా లాంచనప్రాయమైన రేషనింగ్ ప్రవేశపెట్టబడుతుంది.

రాష్ట్రంలో ఆహారధాన్యాల సరఫరా విషయంలో, కొరతజిల్లాలకు ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు సంతృప్తికరంగాలేని అనంతపూర్ తదితర జిల్లాలకు చౌకధరలకు మైలో అధికంగా సప్లయి చేయాలని సమావేశం భావించింది.

సభ్యులెవరూ రాష్ట్రంలో ఆహారపరిస్థితి వట్ల ఆందోళన వెలిబుచ్చలేదు. ప్రదేశాలలో భయోత్పాతం వ్యాపింపకేయరాదని వారు అభిప్రాయపడ్డారు.

రెండవపంట నుంచి ధాన్యం సేకరించటానికి సాధ్యమైనన్నిక్షి అంతా జరగాలని సమావేశం భావించింది. సుమారు ఒకటిన్నర లక్షల టన్నుల ధాన్యం రెండవ పంటనుంచి సేకరించబడుతుంది.

దుర్భిక్షపీడిత ప్రాంతాలలో క్రమబద్ధమైన క్షామనివారణ చర్యలు గైకొనాలని, కొందరు అనధికార సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గైకొంటున్న సహాయచర్యలవల్ల ఫలితం కలుగలేదన్నారు.

ప్రభుత్వం 2.27 లక్షల టన్నుల చియ్యం అవాంతరవిల్వలు విలువచేసి పుంచిందనీ, అవసరమైతే వాటిని కొరతజిల్లాలలో సప్లయికి విడుదల చేయగలదనీ తెలుస్తున్నది. దొంగరవాణా నిరోధకచర్యలను పటిష్ఠం చేయటంపై బాగా చర్చజరిగింది.

శ్రీ టి. నాగిరెడ్డి ఋతుపరిస్థితులపై చర్చజరగాలని ప్రతిపాదించారు. అందుకు సంబంధించిన రెవిన్యూబోర్డు సభ్యుడు ప్రభుత్వం గైకొన్న సహాయ తదితర చర్యలను వివరించారు.

ప్రతిమాసమూ సమావేశమై రాష్ట్ర సలహాసంఘానికి నివేదికలు పంపవలసిందిగా జిల్లా సలహా సంఘాలను కోరటం జరిగింది. నాలుగు జిల్లాలలో మినహా అన్నిజిల్లాలలోను సలహా సంఘాలు ఏర్పాటు చేయబడినాయి.

సమావేశంలో సూత్రప్రాయమైన తీర్మానాలేమీ జరగలేదు. ఆహారపరిస్థితిపై సమీక్షకుగాను సంఘం తిరిగి వచ్చేనెల సమావేశమవుతుంది.

—:o:—

టెలిఫోన్ల కేటాయింపు విధానం పరిశీలన

కేంద్ర ప్రభుత్వంచే త్రిసభ్య సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 5 : టెలిఫోన్ల కేటాయింపు విధానాన్ని క్రమబద్ధం చేయడానికి, అవినీతి, అక్రమచర్యల నిరోధానికి ఒక త్రిసభ్య సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

అంతితపాలాబోర్డు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ రామకృష్ణనాయకత్వాన ఏర్పాటయిన ఈ సంఘం టెలిఫోన్ల కేటాయింపులో ప్రస్తుతం అవలంబిస్తున్న పద్ధతిని, ఇతర విషయాలను పరిశీలిస్తుంది. కేంద్ర సెరవరిశోధకశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. జి. హింగోరనీ, తంతితపాలా శాఖ పోస్టు డైరెక్టర్ శ్రీ కె. ఆర్. నాయర్ ఈ సంఘంలో ఇతర సభ్యులు.

—:o:—

ముద్రాసులో పత్రికా విషయాల సలహా సంఘం

ప్రముఖ సంపాదకులు సభ్యులుగా ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 4– అఖిలభారత వార్తాపత్రికల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. కె. జైన్, ముద్రాసులో పత్రికా విషయాల సలహా సంఘమును ఏర్పాట చేశారు. మెయిల్‌పత్రిక మేనేజింగ్ ఎడిటరు, కన్వీనరుగా ఈ దిగువ సభ్యులతో ఈ సంఘం ఏర్పాటు చేశారు:

సభ్యులు:—''ఆంధ్రపత్రిక'' సంపాదకులు, శ్రీ శంభుప్రసాద్, 'హిందు' సంపాదకులు శ్రీ జి. కస్తూరి, కోయంబత్తూరులోని ''వన్ ఇండియా'' సంపాదకులు శ్రీవి.ఎస్.రామస్వామి స్వదేశమిత్రన్ సంపాదకులు శ్రీ పి. ఎస్. నరసింహన్, ''ఆంతి'' సంపాదకులు శ్రీ ఆర్. ఎస్. కర్మర్, ఆనంద వికటన్ సంపాదకులు శ్రీ ఎస్. ఎస్. జానన్, ''కల్కి'' సంపాదకుడు శ్రీ టి. సదాశివన్.

అమెరికా చర్యల విషయంలో క్యూబాకు రష్యా పూర్తిమద్దతు

సోవియెట్ అధ్యక్షుడు నికొలాయ్‌పోడ్గోర్నీ ప్రకటన

మాస్కో, జూన్ 5 : క్యూబాపై అమెరికా సాగిస్తున్న 'విద్రోహచర్య' విషయంలో, సోవియెట్ రష్యా పూర్తిగా క్యూబా పక్షాన్నే వహిస్తుందని, క్యూబా రిపబ్లిక్‌పై యిటీవల అమెరికా సాగించిన కవ్వింపు చర్యలు అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణ విధానంలో భాగమని, రష్యా అధ్యక్షుడు శ్రీ నికొలాయ్ పోడ్గోర్నీ విన్నవించారు.

సోవియెట్ యూనియన్‌లోని దూరప్రాచ్య భాగమైన ఖబరోవ్స్క్‌లో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు ఆర్థిక విజయాల సాధనకై ఆ ప్రాంతానికి ఆయన కొదమ్ అనుమతి ప్రతిపాదించారు.

సోవియెట్ యూనియన్‌కు చెందిన చైనా, దూరప్రాచ్యంవైపు సరిహద్దులలో రష్యాపై సైనిక సమీకరణను పెంపొందిస్తున్నదని వస్తున్న వార్తలను శ్రీ పోడ్గోర్నీ ప్రసంగం నిర్మాణిస్తూన్నట్లు కనిపిస్తున్నది.

ఖబరోవ్స్క్ నగరంవైపా ఈశాన్య సరిహద్దుకు అరవై మైళ్ళ దూరంలో ఉన్నది. నగరం పరిసర ప్రాంతాలు 1,600 మైళ్ళ పసిఫిక్ తీరానికి ఎదురుగా ఉన్నది.

శాంతి పూర్వకమైన విదేశాంగ విధానం అనుసరిస్తూనే ఆత్మగౌరవాన్ని విడనాడకుండా దేశరక్షణ శక్తిని పటిష్ఠం చేయటానికి అవసరమైన రక్షణ సైగ్ గైకొనటం జరుగుతుందని శ్రీ పోడ్గోర్నీ చెప్పారు.

దేశపు దూరప్రాచ్య సరిహద్దులను రక్షించుకొనటానికి, స్థానిక ప్రజలు సైనికులతోను, నావికులతోను సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవాలని ఆయన ఉద్బోధించారు.

క్యూబాలో అమెరికా గూఢచారి అరెస్టు

హవానా, జూన్ 5 క్యూబాలో గూఢచారిగా ఏర్పాటు చేయటానికి క్యూబా పశ్చిమ తీరానికి పంపబడిన అమెరికా గూఢచారి సంస్థ ఏజెంటును అరెస్టు చేసినట్లు క్యూబా విన్నవించింది.

ప్రధాని ఫిడెల్ కాస్ట్రోను హత్య చేయటానికి అమెరికా గూఢచార సంస్థ ఒకబాంబులో హవానాకు కుట్రదారులను పంపినట్లు ఆరోపిస్తూ క్యూబా అంతరంగిక మంత్రిత్వ శాఖ ప్రకటించిన 24 గంటల్లో ఈ అరెస్టు వార్త ప్రకటితమైంది.

—:o:—

వియత్నాం యుద్ధంలో 256 అమెరికా విమానాల నష్టం

సైగాన్, జూన్ 5 : గత 16 నెలలలో ఉత్తరవియత్నాంపై దాడుల సందర్భంలో 250 అమెరికన్ విమానాలు నష్టమయినట్లు అమెరికా సైనికాధికారి నేడు చెప్పారు.

1961 ఆరంభంనుంచి గత గురువారం వరకు దక్షిణవియత్నాంలో సరి 106 అమెరికన్ విమానాలు కూల్చివేయబడినవని ఆయన చెప్పారు. ఈ సంఖ్యలో హెలికాప్టర్లను చేర్చలేదు.

బోరింగ్ ఆస్పత్రి విస్తరణకై 3 లక్షల విరాళం

జైన్ శ్రీ సంఘ ఔదార్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5 : బోరింగ్‌లోని కంటోన్మెంట్ ఆస్పత్రిలో అవుట్‌పేషెంట్ విభాగం నిర్మాణానికై జైన్ శ్రీ సంఘ్ 3 లక్షల రూపాయలను విరాళం యిచ్చింది.

నేడు సరోజినీదేవీహాలులో జరిగిన ఒక ప్రత్యేక ఉత్సవంలో యీ మొత్తానికి ఒక చెక్‌ను కంటోన్మెంట్‌బోర్డు అధ్యక్షుడైన బ్రిగేడియర్ జి. ఎం. సయీద్‌కు, ఉత్సవానికి అధ్యక్షతవహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అందజేశారు.

ఈ మొత్తాన్ని అందజేసినందుకు జైన్ శ్రీ సంఘ్‌ను ముఖ్యమంత్రి అభినందిస్తూ, ఎంత మొత్తం యిచ్చారనేది ముఖ్యంకాదని, యిప్పటికీ ఆదర్శం కలిగివుండటమే హర్షణీయమని అన్నారు.

ఇటీవల పాక్‌తో జరిగిన పోరాటంలో ప్రాణాలనుసైతం త్యాగంజేసి దేశప్రతిష్ఠను నిలబెట్టినందుకు ముఖ్యమంత్రి సైనికులను అభినందించారు.

సైనిక ఖర్చు ఎక్కువగానే పెడుతున్నప్పటికీ, సైనికులకు అవసరాలు యింకా తీరటం లేదని, ప్రభుత్వం యీ విషయంలో శ్రద్ధచూపగలదని తాము ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జైనులు అన్నిసౌకర్యాలతో సుఖంగా వుండటంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. వారికి అవసరమైన అన్నిసౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తుంది. ఎవరు ఏ మతానికిచెందినప్పటికీ ప్రభుత్వం అందరినీ సమంగా చూస్తుంది. ప్రజలుగూడ తరతమ భేదాలు విస్మరించి దేశాభివృద్ధికై కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

కంటోన్మెంట్‌లోని ప్రజలకు సరియైన సౌకర్యాలు లేనందుకు అంతకుముందు చెక్‌ను అందుకొంటూ శ్రీ సయీద్ వివరం వ్యక్తం చేశారు. అసంఖ్యాకంగా ప్రజలు కంటోన్మెంట్‌లోకి వస్తున్నారు. పౌరసమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రభుత్వం యిస్తున్న సహాయం వలన కంటోన్మెంట్ నడుస్తున్నది. ఈ సహాయం సరిపోదు అనీ, విశేషంగా సహాయం అందజేయాలనీ బ్రిగేడియర్ సయీద్ అన్నారు.

సమావేశ సమయంలోనే శ్రీ సయీద్ 3000 రూపాయిలకు చెక్‌లు అందజేయబడినాయి.

—:o:—

రాజమండ్రిలో శ్రీ వాడేవు సూర్యనారాయణమూర్తి షష్టిపూర్తి

రాజమండ్రి, జూన్4 : భారత ప్రభుత్వ తపాలా శాఖలో సబ్ పోస్టు మాస్టరుగా ఉద్యోగ విరమణచేసిన సుప్రసిద్ధ జ్యోతిషవిదీడుడు శ్రీ వాడేవు సూర్యనారాయణమూర్తి స్వగృహములో మే 22వ తేదీన శ్రాద్ధ వేడ్కోలుగా తమ షష్టిపూర్తి సందర్భంలో సపత్నీకుడుగా విధుల నిర్వర్తించారు. పండితులు సత్కారంచేశారు. పురోహితులు, శిష్యులు, మిత్రులు పాలాయంది దానవాయిపేట లోని వారి గృహమునకు వచ్చి అభినందించారు.

సాయంత్రం 6.30కు విక్రమపురిలో భారత రక్షణశాఖ మాజీ ఉపమంత్రి కల్నల్ డి.ఎన్. రాజు అధ్యక్షతను, శ్రీ మూర్తిగారికి ఘన సత్కారం. సన్మానం జరిగింది.

సుప్రసిద్ధ జ్యోతిష్యండితులు 'గణితశాస్త్రవిధి' శ్రీ పిడుపర్తి కృష్ణమూర్తి శాస్త్రి పండిత ముక్కపల్లి అన్నమ్మదీక్షితులు, ఉపన్యాసపూర్వ భాషులు పురాణికులూ శ్రీ పురాణం పండా సుబ్రహ్మణ్యశాస్త్రిగారలు ప్రసంగిస్తూ రామాపూర్వ భాగము, జాతక రచన, వాస్తు సభాగమములో శ్రీ వాడేవు చిరకాల పరిచయ మున కృషినభినందించి, వారు రచించిన జాతక సారాయణిని, సర్వపూర్వ సింధు వాస్తు గ్రంథములు ప్రజకెంతో ప్రయోజనకరమైనవని తెలిపారు.

సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ ఉల్లి సుబ్బారావు 15 తేలలుగా కృషిచేసి తమ సమీప శ్రీ వాడేవూర

అంతర్జాతీయంగా రూపాయి మారకం విలువ 36.5 శాతం తగ్గింపు

డాలర్ రేటు రు. 7.5 లకు, స్టెర్లింగ్ రేటు రు. 21 లకు పెరుగుదల

నూరు వస్తువులు, కాఫీ, పొగాకు, ముడి ప్రత్తి మొదలైన వస్తువులపై ఎగుమతి సుంకాల విధింపు

న్యూఢిల్లీ, జూన్ 5 :

బంగారంతో రూపాయి విలువను రు 36 5 శాతం మేరకు నేడు భారత ప్రభుత్వం తగ్గించింది. ఈ తగ్గింపు జూన్ 6 వ తేదీ తెల్లవారుఝామున నుండి అమలులోకి వస్తుంది.

ఇంతవరకు రు 4.76 లకు అమెరికా డాలర్ వచ్చేది. ఇప్పుడు డాలర్ విలువ రు 7 5 లకు పెరుగుతుంది. అలాగే స్టెర్లింగ్ విలువ రు 13 1/3 నుంచి రు 21 లకు పెరుగుతుంది. రూబుల్ విలువకూడా రు 5.21 ల నుంచి రు 8.33 లకు పెరుగుతుంది.

ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురీ నేటి రాత్రి పొద్దు పోయాక రేడియోలో ప్రత్యేకప్రసంగం చేస్తూ, ఈ విషయం ప్రకటించారు. ఈ చర్య అవసరమైందనీ, దేశ ప్రగతికి ఇది తోడ్పడగలదనీ ఆయన తెలిపారు.

విదేశీ ద్రవ్యంతో రూపాయి మారకం విలువ తగ్గించిన దరిమిలా, జనసామాన్య వస్తువులు, టీ, కాఫీ, పొగాకు, ముడి ప్రత్తి సహా పెక్కు వస్తువులపై ఎగుమతి సుంకాలు విధిస్తున్నారు.

తెలంగాణ ప్రజల యుద్ధం తరువాత రూపాయి మారకం విలువ తగ్గించటం యిది రెండవసారి. రూపాయిమారకం విలువ తగ్గించటంవల్ల దేశ ఆర్థిక స్థితి మెరుగు కాగలదని తమ ప్రసంగంలో కేంద్ర ఆర్థికమంత్రి అన్నారు.

బాగ్రత్తలు తీసుకొంటుంది. దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యాల ధర పెరిగినప్పటికీ పంపిణీ ధర పెంచాలని భావించటం లేదు. కిరసనాయిలు పెట్రోలు పరిస్థితి కూడ యిలాగే ఉన్నది. అయితే దిగుమతి సుంకాలు మొదలైనవి సర్దుబాటు చేయటంద్వారా వీటి పంపిణీ ధర పెరుగకుండా చర్య తీసుకొంటారు.

విదేశాలలో పిల్లలు చదువుకొంటుంటే ఆ తలిదండ్రులకు కొంత బుణసౌకర్యం కల్పించటానికి కూడా ఉద్దేశించారు.

విదేశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వోద్యోగుల ఉపకార వేతనాల మొత్తాన్ని కూడా పెంచుతారు.

అధికపారితోషికాలు లక్ష్యం దృష్ట్యా దిగుమతి చేసుకొన్న ఎరువులు ధరలలో పెరుగుదలను వ్యవసాయదారుని భుజస్కంధాలపై బడకుండా తగిన పద్ధతులు యువ్వటంద్వారా జాగ్రత్తపడతారు.

ఎరువులు, ముడి పదార్థాలు, వ్యవసాయానికివచ్చే పదార్థాలపై దిగుమతిసుంకం యుక్తమైన గూడ ఉండదు.

నేడు ప్రకటింపబడిన యీ నిర్ణయం అనేక వర్గాలలో ఆశ్చర్యాన్ని కలిగించింది. రూపాయిమారకం విలువ ఎంతమాత్రం తగ్గింపబడదని యిటీవల పార్లమెంటులో శ్రీ అశోక్ మెహతా స్పష్టం చేసినప్పటికీ రూపాయిమారకం విలువ తగ్గించేందుకు విముఖత వెల్లడించిన వాణిజ్య శాఖ వినోదకు దృష్ట్యా ఇప్పటి యీ నిర్ణయం చాల నుండికి ఆశ్చర్యం కలిగిస్తున్నది.

—:o:—

బోర్నియో నుండి బ్రిటిష్ దళాల ఉపసంహరణ

త్వరలో జరుగుతుందని యింకు ప్రకటన

కౌలాలంపూర్, జూన్ 5: మలేసియా సరిహద్దు ప్రాంతమైన బోర్నియోలో గల బ్రిటిష్, కామన్‌వెల్త్ సైనిక దళాలు త్వరలో ఉపసంహరింపబడగలవని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్‌రహమాన్ అన్నారు.

మలేసియా ఇండోనేసియాలమధ్య రాజీ దవుత్యరాయబారులు నెలకొన్న అనంతరం సైన్యాల ఉప సంహరణ జరుగుతుందని 'ఉటూసన్ బనస్' పత్రికావిలేఖరితో మాట్లాడుతూ మలేసియా ప్రధాని అన్నారు.

సింగపూరును ఇండోనేసియా గుర్తించటంపై టుంకుఅబ్దుల్‌రహమాన్ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఇది మంచికే జరిగిందనీ, కలోనిత ప్రాంతంలో శాంతిపూర్వక స్థాపనజరిగే మార్గాలను కనుగొనుతుందనీ ఆయన అన్నారు.

—:o:—

వ్యోమగాముని అంతరిక్ష విహారం

రాత్రి 10.34 కు ప్రారంభం

కేప్‌కెన్నెడీ, జూన్ 5: జెమినీ—9 లో అంతరిక్షయానం చేస్తున్న యిద్దరు వ్యోమగాములలో ఒకరైన శ్రీ యూజీన్ సెర్నన్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10.34 గంటలకు వ్యోమనౌకనుండి వెలుపలికి వచ్చి అంతరిక్షవిహారం మొదలుపెట్టారు. ఆయన రెండున్నర గంటలపాటు యీ విహారం చేయవలసి వున్నది.

శ్రీ సెర్నాన్ అంతరిక్షంలో 46000 మైళ్ళు పయనిస్తూ రెండు పర్యాయ ప్రదక్షిణం చేయగలరు.

జెమినీ— 9 వ్యోమనౌక అప్పుడు గంటకు 17500 మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తున్నది.

మాస్కోలో వేశ్యావృత్తి

సోవియట్ పత్రిక కథనం

మాస్కో, జూన్ 5: మాస్కో నగరంలో వ్యభిచారవృత్తి వున్నదని మొట్టమొదటిసారిగా నేడు సోవియెట్ వార్తాపత్రిక "కోమ్‌సొ మోల్స్కాయా ప్రావ్దా" పేర్కొన్నది. కష్టంలేని పనిచేసి జీవితం వెళ్లబుచ్చుటంగాక, యీ విధంగా రోజుకు 100 డాలర్లు సంపాదించాలని యీ వృత్తిలోవున్న యువతులను, పనిశాలలను ఏర్పాటు చేస్తున్న విదేశీయులను యీ పత్రిక నిశితంగా విమర్శించింది.

పాఠశాలలకు హైహీళ్ళకు వచ్చి యీ యువతులు విదేశీయులను తీసుకువెడుతుంటారని ఆ పత్రిక పేర్కొన్నది.

ఎప్పటికప్పుడు యీ యువతులను పోలీసులు అరెస్టు చేయటం,న్యాయస్థానాలలో వారికిశిక్షలువడటంజరిగినా, జైలునుండి బయటకు వచ్చినవెంటనే తిరిగి వారు అదే వృత్తిని కొనసాగిస్తున్నారు. ఇదంతా జరిగేలా అట్టి పెట్టాలనుకొన్న వాతావరణాన్ని కలుషితం చేయటమేనని ఆ పత్రిక పేర్కొంటూ యీ కలుషితాన్ని కడిగివేసేచర్యలు వెంటనే తీసుకోవాలని కోరింది.

—:o:—

పంజాబ్‌లో అల్లర్లు ప్రభుత్వం సహించదు

రామ్‌కిషన్ హెచ్చరిక

అమృత్‌సర్, జూన్ 5: పంజాబ్ రాష్ట్రములో ఎటువంటి పరిస్థితులలోనైనా శాంతి భద్రతలను కాపాడ దానికే రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ అన్నారు.

పంజాబు విభజనకై ఏర్పడిన సరిహద్దు సంఘం నివేదికను ప్రకటించినతర్వాత రాష్ట్రంలో అల్లర్లు జరిగితే ప్రభుత్వం సహించబోదని స్థానిక పాటశాలలో బహుమతి ప్రదానోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ రామ్‌కిషన్ అన్నారు.

మత సంబంధమైన ఏ అలజడినీ ప్రభుత్వం సహించదనీ, నిందితులపై కటిన చర్యలు గైకొనబడుతాయనీ ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వచర్య ఫలితాలు: ప్రముఖుల వ్యాఖ్యలు

మద్రాసు, జూన్ 5: రూపాయివిలువ తగ్గింపువలన లాభం కలుగటం అనుమానాస్పదమని ఆంధ్ర వాణిజ్యమండలిఉపాధ్యక్షుడు శ్రీ పీ.బ్రహ్మయ్య నేడు ప్రభుత్వప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అన్నారు. గత కొద్ది కాలంగా రూపాయి విలువ తగ్గింపు చర్యను గైకొనబోమని ప్రభుత్వం పదేపదే ప్రకటించింది. ఇప్పుడు యిట్టి ప్రకటన రావటం ఆశ్చర్యకరంగా ఉన్నది. ఇది ఎంతో క్లిష్టమైన విషయం. జాగ్రత్తగా పరిశీలించాలి అని ఆయన అన్నారు.

రూపాయిమారకం విలువ తగ్గింపు బదులుగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం భారీగా సుంకం విధిస్తున్న దిఅని ఫెంథుస్తాన్ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ బల్వంతరాయ్ అన్నారుఇంతవరకు. ఆర్థికమంత్రులు అంగీకరూ మారకం విలువ తగ్గించబోరనే చెప్పారు. మారకం విలువ తగ్గించడంపరిష్కారం కాదు. ఉత్పత్తిఖర్చు తగ్గించటమే మార్గం. దిగుమతి ప్రోత్సాహక పథకాలను రద్దుచేయటం మంచిది కాదు. అని ఆయన అన్నారు.

పరిశ్రమల ప్రగతి కుంటుపడుతుంది

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్థికవేత్త అయిన శ్రీ బినిలాల్ బి మెహతా ఇలా వ్యాఖ్యానించారు : ఈ చర్య వల్ల పరిశ్రమల ప్రగతి కుంటుబడుతుంది. దిగుమతి చేసుకునే సరుకుల ఖరీదు పెరుగుతుంది. రూపాయి విలువ తగ్గించి నందువల్ల సహజంగా ఎగుమతులు పెరగాలి. అయితే భారత దేశం ఎగుమతిచేయగలిగిన సరుకులు అంతగా లేవు కాబట్టి అట్లా జరగదు. దేశంలో కూడ ధరల స్థాయి పెరుగుతుంది. ఇప్పటికే మన దేశంలో ధరలు ప్రపంచ ధరలకంటే హెచ్చుగా ఉన్నాయి. రూపాయివిలువ తగ్గింపు మూలంగా అవి మరింత పెరుగుతాయి.

వృత్తుల ఎన్నికపై విద్యార్థులకు సహాయం

జగీవనరామ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 5: విద్యార్థులకు వృత్తి సంబంధమైన అసక్తి ఏ తీరులో ఉన్నదో తెలుసుకొనేందుకు ఫౌయ్యర్ పెకండరీ పాఠశాలస్థాయికి ముందుగానే వృత్తిశిక్షణం జరగాలని కేంద్రకార్మికమంత్రి శ్రీజగ్జీవన్‌రామ్ అన్నారు.

పరిధైన సమయంలో విద్యార్థుల అసక్తిని కనిపెట్టి వారికి తగు సౌకర్యాలు కలుగజేయవలసిన దేశంలో ఎంతో శక్తి వృథా అయిపోతున్నదని "మీ వృత్తిని ఎన్నుకొనండి" అనే 10 రోజుల ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర మంత్రి అన్నారు. ఈ ప్రచారాన్ని ఢిల్లీ పరిపాలనవిభాగం కొనసాగిస్తున్నది.

దేశంలో నానాటికి నిరుద్యోగం ప్రబలుతోంది. ప్రస్తుతం రంగం గాని, ప్రభుత్వ రంగం గాని నిరుద్యోగ సమస్యను ఎంత మాత్రం ఎదుర్కోనలేక పోతున్నవి. ఎక్కడో ఏదో లోపం వున్నది. దానిని సరి చేయాలి అని ఆయన అన్నారు.

కొన్ని తరహా వుద్యోగాలకు తగిన అభ్యర్థులు లభించకపోతే పరిశ్రమల యజమానులు వుద్యోగ నిబంధనలను సడలించాలి. ఉద్యోగాల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ అభ్యర్థులకు తగు సలహాలిచ్చే ప్రత్యేక సంస్థ ఒకటి ఏర్పాటు చేయాలి అని ఆయన సూచించారు.

ఢిల్లీకి స్వరణ్ సింగ్ తిరుగు ప్రయాణం

బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలు సమాప్తం

లండన్, జూన్ 5 : బ్రిటిష్ మంత్రులతో ఘనాయోచనలపాటు సమాలోచనలు జరిపిన అనంతరం, భారతవిదేశీవ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

శ్రీ స్వరణ్‌సింగ్ బ్రిటిష్ నాయకులతో ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరిపారు.

ఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు ఆయన ఈవేళ ఒక గంటకుపైగా బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆర్థర్ బాటమ్‌లీతో సమాలోచనలు జరిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్ బుధవారంనాడు ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌ను, లార్డ్ చాన్సలర్ లార్డ్ గార్డినర్‌ను, విదేశాంగమంత్రి శ్రీ మైకేల్ స్టీవార్ట్‌ను కలుసుకున్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ పారిస్‌నుంచి ఇక్కడకు వచ్చారు. భారతదేశానికి ఆర్థిక సహాయం విషయాన్ని ఆయన పారిస్‌లో ప్రస్తావించి ప్రభుత్వంలో మ[illegible]

కొచ్చిన్-న్యూఢిల్లీ మధ్య మూడవతరగతి స్లీపర్ కోచీలు

మద్రాసు, జూన్ 5: కొచ్చిన్ న్యూఢిల్లీల మధ్య, కేరళ ఎక్స్‌ప్రెస్, పదరన్ ఎక్స్‌ప్రెస్‌లలో మూడవ తరగతి స్లీపర్ కోచీలు (111 టయర్) వడవటం జరుగుతుంది. కొచ్చిన్ నుంచి సోమ, మంగళ, బుధ, శుక్ర, శనివారాలలో ఈ స్లీపర్ కోచ్‌బండ్లు నడుస్తవి.

న్యూఢిల్లీనుంచి, ఆది, సోమ, మంగళ, గురు, శుక్రవారాలలో ఈ ఏర్పాటుతో ఎక్స్‌ప్రెస్‌బండ్లు నడుస్తవి.

ఈ పథకాన్ని కొచ్చిన్‌లో కేరళనుంచి న్యూఢిల్లీలో ఎల్లుండినుంచి ఆరంభం అవుతుంది.

ఎగుమతి ప్రోత్సాహ పథకాల రద్దు

దిగుమతి లైసెన్సులను మంజూరు చేసే అవకాశం కల్పిస్తూ ప్రవేశపెట్టిన ప్రత్యేక ఎగుమతి ప్రోత్సాహక పథకాన్నిటిని తక్షణం రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఎగుమతులను ప్రోత్సహించటానికై ముడివస్తువులు, యంత్రాలు, పరికరాలు దిగుమతులు కేటాయింపు క్రమంగా జరిగేటట్లు చూడటానికి కార్యదర్శుల సంఘం ఒకటి పథకాలు రూపొందిస్తున్నది.

బడ్జెట్‌కు దెబ్బతగలదు

నిత్యావసరద్రవ్యంతో రూపాయిమారకం విలువ తగ్గించటంవల్లనూ,నేడుప్రకటించబడిన ఇతర చర్యలవల్లనూ 1966—67 బడ్జెట్ దెబ్బ తినదని ఆర్థికశాఖప్రతినిధి ఒకరు నేటి రాత్రి తెల్పారు. "బడ్జెట్ పరిస్థితి అధ్వాన్నం కాదనీ, కొంతవరకూ అది పెరుగుకావచ్చునని మనంఆశిస్తున్నాం" అని ఆయన తెల్పారు.

ప్రపంచబ్యాంకునుంచి వచ్చిన జెల్ సంఘం రూపాయి మారకం విలువ తగ్గించాలని సిఫార్సు చేసినప్పటికీ, ఆ సిఫార్సును భారతప్రభుత్వం ఆమోదించకుండా వున్నది.

1949 లో పౌండ్ స్టెర్లింగ్ విలువ తగ్గించినందున రూపాయిమారకం విలువ గూడ తగ్గించటం జరిగింది.

రూపాయిమారకం విలువ తగ్గించటంతో భారతప్రభుత్వం అనేక యితర చర్యలను ప్రకటించింది. వీటిలో 12 వస్తువులపై ఎగుమతి సుంకం విధింపు, అనేకవస్తువులపై దిగుమతిసుంకం సర్దుబాట్లు వున్నాయి.

నేడు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రూపాయి మారకం విలువ తగ్గింపుపై నిర్ణయం తీసుకొన్నారు.

ప్రభుత్వకార్యాలయాలకు శెలవు

కొత్తపద్ధతిపై మారకం ధర్యలు నిర్ణయం చేసేందుకు వీలుగా నగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు చట్టంక్రింద జూన్ 6, 7 తేదీలలో సెలవు తేదీలుగా ప్రభుత్వంప్రకటించింది.

సుదీర్ఘమైన సవివరమైన ఆలోచన పిమ్మట ప్రభుత్వం రూపాయి మారకం విలువ తగ్గించాలని నిశ్చయించిందనీ, ప్రస్తుత పరిస్థితులలో ఆర్థికస్థితి మెరుగుపడటానికి లాభకర్య అతిముఖ్యమని ప్రభుత్వం నమ్ముతున్నట్లు నేడు జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

బంగారంతో రూపాయి మారకం విలువ 36.5 శాతం తగ్గిందనీ, అమెరికా డాలర్, రష్యా రూబుల్, పౌండ్‌స్టెర్లింగ్‌లతో రూపాయి మారకంవిలువ 57 శాతం తగ్గినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వం జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో, యీ నిర్ణయంవలన లాభాలు పెరుగుతాయనీ, తద్వారా భారత ఎగుమతి పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందనీ,పనిరులు ఇలోభకంగా అభివృద్ధిచెందగలవనీ పేర్కొన్నారు.

ధరల పరిస్థితి

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా ధరలలో కొంత పెరుగుదల వుండవచ్చు. అయితే యీ పెరుగుదల, యిప్పుడు దిగుమతి అయిన సరుకులు అమ్మబడేటంతో హెచ్చు స్థాయిలో వుండదు.

రూపాయి విలువ తగ్గింపువలన జీవన వ్యయం పెరుగకుండా ప్రభుత్వం తగు

పెకింగ్ విశ్వవిద్యాలయంలో బూర్జువా రాచరికవాదులు

—పీపుల్స్ డెయిలీ ఆరోపణ

పెకింగ్, జూన్ 5 :

కమ్యూనిస్టు సంస్కృతికి ప్రధాన కేంద్రమైన పెకింగ్ విశ్వవిద్యాలయం గత కొన్ని సంవత్సరాలుగా "బూర్జువా రాచరిక వాదులకు" కంచుకోటగా ఉన్నదనీ, పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కుట్రపన్నుతున్నారనీ పెకింగ్ పీపుల్స్ డెయిలీ పత్రిక నేడు తెలియజేసింది.

విశ్వవిద్యాలయం కమ్యూనిస్టుపార్టీ సంఘం కార్యదర్శి శ్రీ లుపింగ్, ఉపకార్యదర్శి శ్రీ పెంగ్ పీ—యున్‌లను వారి పదవులనుంచి తొలగించటంపై పీపుల్స్ డెయిలీ సంపాదకీయం వ్రాస్తూ ఈ ఆరోపణ చేసింది.

'లూపింగ్, ఆయన మిత్రులూ'' అని ఆ పత్రిక విద్వేష భావంతో అభివర్ణించింది. "సిద్ధాంత విద్రోహులు" వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో వీరు యిప్పుడు గురి అయ్యారు.

"రాచరికవాదులు" అన్న ఆరోపణ కొత్త పదబంధం. విశ్వవిద్యాలయ వాయకులలో కొద్ది మంది రాచరికవాదులు విద్యార్థులను సిద్ధాంతవిద్రోహుల పంథా పట్టించేందుకు వారిని బూర్జువాలకు వాలుగా తయారు చేసేందుకు వారు ప్రయత్నించారు" అని ఆ పత్రిక తెలియజేసింది.

లూపింగ్, ఆయన అనుయాయులు, తమ భావాలను ఆమోదించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, కార్మికుల, రైతుల పిల్లలను ద్వేషించారని కూడా అది తెలియజేసింది.

"పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించేందుకు జరిగిన కుట్రలను ధ్వంసం చేసే పోరాటం విజయవంతంగా కొనసాగుతున్నది. ప్రజాబాహుళ్యం తమను చుట్టుముట్టారని బూర్జువా రాచరిక వాదులు తెలుసుకున్నారు." అని పీపుల్స్ డెయిలీ సంపాదకీయం ప్రకటించింది.

—:o:—

పనాజీ, జూన్ 5—మూడు సంవత్సరాల క్రితం ప్రణాళికలు మొగినా, విపరీతంగా విదేశీ సహాయం లభిస్తున్నా దేశం వివిధ చిక్కులను ఎదుర్కొంటూనే వున్నది. ఈ పరిస్థితి కొన్నాళ్ళ పర్యంతం నిలిచేటంటి వున్నదనీ, అలాంటి పరిస్థితి ప్రజా సామాన్యం పట్ల అధ్యక్షులు శ్రీ వీ. జి. గోలేకర్ అన్నారు.

బలిమెల జల విద్యుత్ కేంద్రం

రష్యా నిపుణులచే ప్రాజెక్టు నివేదిక సమర్పణ

భువనేశ్వర్, జూన్ 5 : ఒరిస్సాలో స్థాపించవున్న 360 మెగావాట్ల బలిమెల జలవిద్యుత్కేంద్రంప్రాజెక్టు నివేదికను నేడు సోవియట్ నిపుణులబృందం ఒరిస్సా ప్రభుత్వానికి సమర్పించింది.

ఆ తరువాత యీప్రాజెక్టు నివేదికగురించి సోవియట్ నిపుణులబృందం ఒరిస్సా ప్రభుత్వాధికారులతో చర్చించారు.

సోవియట్ నిపుణులబృందం యిదివరకే ప్రాజెక్టుస్థలాన్ని సందర్శించారు. శాస్త్రబృందం నాయకుడు హెరెంజర్ సి. టి. వి. విశేషరీతో ప్రసంగిస్తూ, యిప్పటికప్పుడే విద్యుత్కేంద్రం నిర్మాణపుపని అనుకున్న ప్రకారం జరుగుతోందని అన్నారు.

ఎం.పి.ల రైలు పెట్టెపై రౌడీల దాడి

హౌరా స్టేషన్‌లో సంఘటన

సమగ్ర విచారణకు ఆదేశం

కలకత్తా, జూన్ 5: ప్రభుత్వరంగంలోని పరిశ్రమలను పరిశీలిస్తున్న పార్లమెంటు సభ్యుల బృందం ప్రయాణం చేస్తున్న రైలుపెట్టెపై హౌరా స్టేషనులో కొంత మంది రౌడీలు దాడి జరిపిన సంఘటన గురించి పూర్తి నివేదికను యీ వారం లోగా కైత్యమంత్రి శ్రీపాటిల్‌కు పంపుతారు.

ప్రధానికి పార్లమెంటు సభ్యులు ఫిర్యాదు చేసిన ఫలితంగా సమగ్రమైన విచారణ జరిపి నివేదిక పంపవలసిందిగా శ్రీ పాటిల్ ఆదేశించారు.

పంజాబ్ విభజన

ఆదోని మునిసిపాలిటీ

కావలెను

ఈ క్రింద తెలుపబడిన ఉద్యోగములకు 17—6—1966 తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఉర్దు బి.ఎస్.సి., ఎల్. టి. : అభ్యర్థి బి.ఎస్ సి.లో ఉర్దు భాషను ఒక సబ్జక్టుగా చదివి యుండవలెను. ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలు బి.ఎస్ సి.లో అతని ప్రత్యేక సబ్జక్టులుగా నుండవలెను. మరియు ఫిజికల్ సైన్సులో శిక్షణపొంది యుండవలెను.
2. కమ్యూనిటీ ఇన్‌స్ట్రక్టర్ : టైపు రైటింగ్ మరియు షార్ట్‌హాండ్ హైయ్యర్ మరియు టి. టి. సి.
3. లెక్కలు ఎల్. టి. అసిస్టెంటు: బి.ఏ. లేక బి. ఎస్‌సి. ఎల్. టి.
4. తెలుగు పండితులు గ్రేడ్ II : పండిట్స్ ట్రెయినింగుతోపాటు ఒరియంటల్ టైటిల్
5. పోస్ట్ గ్రాడ్యుయేట్ అసిస్టెంటు ఇంగ్లీషు : ఎమ్. ఏ., బి. టి., లేక బి. ఏ., బి. టి., లేక షార్ట్ సర్టిఫికెట్ కోర్సు హోల్డర్.

జీతపు స్కేలు : గవర్నమెంటు జీతపు స్కేళ్ళు ప్రకారము జీతము చెల్లబడును.

ఆదోని, (సం) ఎన్. వీరంగనాయకులు,
1.6.66 సెక్రటరీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కావలెను

ది కాకెర్లపల్లి వెంకటరెడ్డి గవర్నమెంటు కాలేజి ఫర్ఉమెన్, కర్నూలు 1—7—66 తేదీనుండి తెరువబడును. ఈ కాలేజిలోనుండు పి. యు. సి. మరియు బి. ఏ. (జనరల్) మరియు బి. ఎస్ సి.(జనరల్) ఖూద్దు యేండ డిగ్రీ కోర్సులకు బోధింపబడును.

రాయలసీమగానీ లేక మనియాళ్లదు భ్యతాగని 0—50 సైటులు ఈ కాలేజికి భర్తీంచి, ఈ కాలేజీలో నప్పలు చేయబడిన ప్రింటెడ్ ఫారములోనే ప్రవేశమునకు దరఖాస్తు దాఖలు చేయవలెను. ప్రాస్పెక్టస్ మరియు అడ్మిషను ఫారములకు పోస్టలు అడ్డరుగాని లేక పోస్టేజి స్టాంపులుగాని పంపినయెడల లంగీకరించ బడవు. అనుభవమైన ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయకుండుటకు దరఖాస్తుదారులు పి.యు. సి. కోర్సు, పస్ట్ బి. ఏ పి., (జనరల్) / బి. ఏ. (జనరల్) కోర్సులందు ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు పరీక్షా ఫలితములు ప్రకటించిన తేదీనుండి 10 దినములలోపల ప్రిన్సిపాలువారికి అందవలెను.

కె హేమలత,
ప్రిన్సిపాల్.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

R. O. C. NO. Adv. 15/EE/AD 1/66 తేది 25—5—66

టెండరు నోటీసు

ఈ క్రిందిపనులకు సీలువేసిన టెండర్లు తిరుమల తిరుపతిదేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి22—6—66 నాడు సా. 4.00 గంటలలోగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అందుకొనుటకు నిర్ణయింపబడిన ఆఫరుతేదీకి ముందుగా ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఖరీదు చెల్లింపబడునట్లు చలాన దాఖలు పరిచి, టెండరు షెడ్యూళ్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.టి. దేవస్థానములు,తిరుపతి వారి పరిధి ఆఫీసు పనివేళలు యే దినమునందైనను పొందవచ్చును. గమనిక:—టెండరు అంగీకరించు అధికారి యే టెండరునుగాని లేక అన్నిటెండర్లనుగాని యే కారణము తెలుపకయే నిరాకరించు అధికారము కలిగియున్నారు.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు సొమ్ము	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు డాకుమెంటు వెల
1	2	3	4	5	6
		రు.	రు.		రు
1.	అంజనాద్రి నగరు మరియు గరుడాద్రి నగరు లందు నిర్మాణములో నున్న 50 కాటేజీలకు ఫర్నిచరు యేర్పాటు చేయుట.	95,000	2,375	2 నెలలు	2/—
2.	తిరుమలయందలి టి.బి. ఆవరణం, ఏ. టి. సి. ఆవరణము మరియు ఎస్. ఎం. సి. ఆవరణములలోకాటేజీలకు ఫర్నిచరు ఏర్పాటుచేయుట.	86,200	2,155	2 నెలలు	2/—
3.	శంఖుమిట్ట ఎక్స్‌టెన్షన్స్‌లోని కాటేజీలకు, యాత్రికుల షెడ్డులకు 1 మరియు 2వ నంబరములకు ఉపయోగ పడునట్లు వెలుపలివైపు మురుగు కాల్వల మెయిన్లు సబ్ మెయిన్లు	62,000	1,550	3 నెలలు	2/—
4.	తిరుమలయందు కాంటిన్ భవనము నిర్మించుట.	3,20,000	8,000	18 నెలలు	10/—
5.	తిరుమలయందలి ఇంజనీరింగ్‌స్టాక్ నకు ఏ. సి. షీట్లు నప్పలుచేయుట	91,500	2,290	2 నెలలు	2/—

(సం.) కే ఉమాపతి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

క్రొత్త... మర్ఫీ

మోడల్ టిఎ/టియు 0776



చక్కనికొయ్య క్యాబినెట్ * లోపలమీదైన రీ ప్రొడ్యూసర్ * స్పష్టమైన ధ్వని * ఆల్ వేవ్ * 4-బ్యాండ్లు * 6—వాల్వులు (శ్రీ ఫంక్షన్లు) * 5-విధముల టోనులో కీ పేట్ * లాంగ్ పెర్ఫెక్టు * ప్రత్యేక స్టాండు మరియు టెబుల్ కంట్రోల్స్ * పరిమాణం, పికప్‌కు మరియు వెలుపలి లౌడ్‌స్పీకర్లకు సాకెట్లు.

ధర : రు.466.67 పన్నులూ సుంకములూ మాత్రమే కలుపకొని, అన్నగత పన్నులు మరియు యితర స్థానిక పన్నులు అదనము.
అదనపు సమాచారం కొరకు ధర (పోస్టాఫీసు పన్ను)

ప్రతిసంవత్సరమూ క్రొత్త క్రొత్త మోడల్సు మర్ఫీ మాత్రమే అందిస్తుంది.

murphy radio

మర్ఫీ రేడియో మీ గృహంలో అందాన్నిస్తుంది!

Murphy sets the standard

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. జ్యేష్ఠ బ॥ చవితి 1966 సం. జూన్ 7 మంగళవారం మంగ. చవితి : ప. 3.2, ఉ. షా : 6. 1.28, వర్జ్యం : సా. 5.52 మొదలు 7.37 వరకు,

1966 సం. జూన్ 8 బుధవారం బుధ. : పంచమి సా. 4.49, శ్రవణం : 6. 3.50, వర్జ్యం : రా. 8.17 మొదలు 10.4 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొనరింతు రవి పేయకునికి
మానవులు పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. జ్యేష్ఠ బ॥ చవితి
మంగళవారం

రూపాయి మారకపు విలువ తగ్గింపు

రూపాయి మారకపు రేటును తగ్గించారు. అంటే దేశంలో ఆ రూపాయి విలువ తగ్గిందని అర్థంకాదు ఇతర దేశాల పలాణీ ద్రవ్యంతో పోల్చినప్పుడు రూపాయి విలువ తగ్గింది. ఉదాహరణకు ఈ విలువ తగ్గింపునకు పూర్వం రు. 4.76 పైసలకు ఒక అమెరికన్ డాలరు వచ్చేది ఇప్పుడు 7 రూపాయల 50 పైసలు పెడితేనే గాని ఒక డాలరు రాదు. అదే విధంగా ఇతర దేశాల ద్రవ్యాల విషయంలో రూపాయి విలువ తగ్గుతుంది.

దీని అర్థం ఇది: పూర్వం ఒక్క డాలరు పెడితే 4 రూపాయల 76 పైసల వరుకును ఈ దేశంలో ఆ డాలర్లు ఉన్నవాళ్లు కొనుగోలు చెయ్యగలిగి ఉండేవాళ్లు. ఇప్పుడు అదే డాలరుకు ఈ 7.50 ల వరకు కొనుగోలు చెయ్యవచ్చు. అంటే ఈ విలువ తగ్గింపు వలన మన ఎగుమతులు పెరిగే సావకాశం ఉంది అంతే గాక ఇతర దేశాల ద్రవ్యం మన దేశంలోనికి పెట్టుబడుల రూపంలో ఎక్కువగా కూడా ఎక్కువ అవకాశం ఏర్పడుతుంది. అయితే ఇప్పుడు మనం ఇతర దేశాలతో సరుకులు కొనుగోలు చేసే దిగుమతి చేసుకోవాలంటే సరుకు ధర పెరుగుతుంది. ఇది కూడా ఒకవిధంగా లాభమేనని అనవచ్చు అనవసరమైన దిగుమతులు తగ్గిపోతాయి అవసరమైన సరుకులను మాత్రమే దిగుమతి చేసుకోవలసి ఉంటుంది.

ఇప్పుడు రూపాయి విలువను చేసిన మార్పువల్ల కలిగే ఫలితాలలో ఇవి ప్రధానమైనవి. అంతే గాక దొంగవ్యాపారము రూపాయికివున్న బ్లాక్ మార్కెటు రేట్లు మొదలైనవి కొంతవరకు తగ్గుతాయి అయితే ఇప్పుడు రూపాయి విలువను 36.5 శాతం మాత్రమే తగ్గించారు దేశంలో నేరూపాయి విలువ ద్రవ్యోల్బణం మొదలైన అనర్థాల కారణంగా బాగా తగ్గిపోయింది. ధరలు పెరిగిపోయినాయి. ఇప్పుడు ఈ చర్యవల్ల ఆ ధరలు తగ్గుతాయని చెప్పలేము కొన్ని దిగుమతి సరుకుల ధర ఇందుమూలంగా విధిగా పెరుగుతుంది గనుక, ఆ బాధను దేశం భరించవలసి వుంటుంది అయితే ప్రభుత్వం ఇక్కడ ఒక్క విధంగా వ్యవహరించబోతున్నది. ఎరువులు మొదలైన కొన్ని ముఖ్యమైన సమస్యల విషయంలో రూపాయి మారకపు రేటును తగ్గించడంవలన ధరలలో వచ్చే తేడాను తానే భరించి, ఆ సరుకు మామూలు ధరకు జనానికి లభించేట్లు చేయదలచుకుంది. ఇది మంచి ఆలోచన.

దేశానికి స్వాతంత్ర్యంవచ్చిన అనంతరం రూపాయి మారకపు రేటును తగ్గించడం ఇది రెండవసారి. 1949 సెప్టెంబరులో మొదటిసారి తగ్గించడం జరిగింది అప్పుడు మన దేశం ఒక్కటే గాక స్టెర్లింగ్ ప్రాంతం అనబడే ప్రాంతానికి చెందిన దాదాపు అన్ని దేశాలుకూడా అట్లా తమ తమ చలామణీ ద్రవ్యాల విలువలను తగ్గించాయి. అందువల్ల అప్పుడు మనకు కొన్ని రాజ్యాలు తోడువుంది. పైగా స్టెర్లింగ్ ప్రాంతంలో మనకు ఉన్న అధిక వ్యాపారాదిక సంబంధాలను పురస్కరించుకొనికూడా అప్పుడు ఆ విధంగా చేయవలసివచ్చింది ఇప్పుడు ఇందులో ఏ దేశమూ మనకు తోడు లేదు. మన దేశం ఒక్కటే ఈ పని చేయవలసి వచ్చింది ఇప్పుడు ఒక్క డాలరు ప్రాంతంనుంచేగాక, స్టెర్లింగ్ ప్రాంతంనుంచికూడా మన సంతెప్పించుకోవలసి వున్న వస్తువుల ధరలు మనకు పెరుగుతాయి అనగా పూర్వం 100 రూపాయలుపెట్టి ఆ దేశాలలో కొంటున్న సరుకు ఇప్పుడు136.5 రూపాయలు పెడితేగాని రాదు. అప్పటికీ ఇప్పటికీ తేడా ఇది.

నిజం చెప్పాలంటే అప్పుడు ఏ పరిస్థితులలో రూపాయి రేటును తగ్గించవలసి వచ్చిందో ఇప్పుడు అటువంటి పరిస్థితులే, అంతకన్నా ఘోరంగా ఏర్పడి నందువల్ల ఈ పని చెయ్యవలసి వచ్చింది. స్టర్లింగ్ బ్యాంకు వారు, అమెరికా వారు ఈ సూచన చేశారు గనుక ఈ పని భారత ప్రభుత్వం చేసిందని ఎవరన్నా వాదిస్తే వారు పరిస్థితి తెలియక గాని, తెలిసి కూడా ప్రచార ధోరణిలో గాని అట్లా వాదిస్తున్నారని అర్థం ప్రపంచ బ్యాంకు వారు గాని, అమెరికా వారు గాని, లేక మరి ఇంకొకరు గాని ఈ పని చెప్తే బాగుంటుందన్నారు గాని, విధిగా ఈ పని చేసే తీరాలని బలవంతం చెయ్యలేదు అందుచేత ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితిని గూర్చి బాగా ఆలోచించిన మీదటనే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చిందని చెప్పవలసి ఉంటుంది ఇప్పట ఇతర దేశాలు గనుక మనల్ని గట్టిగా ఆదుకొని ఉన్నట్లయితే ఇప్పుడు ఈ పని చేయవలసిన అవసరం ఏర్పడేది కాదంటే అది వేరే విషయం విల్సన్ మొదటి ప్రభుత్వంలో స్టెర్లింగ్‌కు ఇటువంటి భయమే ఏర్పడ్డప్పుడు ఆయా దేశాలు బ్రిటనును ఆ కష్టంలో ఆదుకొన్నాయి ఇటువంటి పొకిర్యం మనకు లభించడం లేదు.

అంటే ఇప్పుడు మనం తక్కిన ప్రభుత్వానికి వేరే గత్యంతరం లేదా అంటే లేదనే చెప్పవలసి వుంది రూపాయి పెట్టిన పిలువకు అసలు విలువకు తేడా వచ్చేసింది. దేశంలో తగినంత వస్తూత్పత్తి జరిగిఉంటే రూపాయికి ఇప్పుడు ఈ గతి పట్టేది కాదు. ఆర్థికవేత్తలు చేస్తున్న లెక్కల ప్రకారం రూపాయి విలువ ఇప్పుడు 25 పైసలకు మించి పుందని విదితం అవుతుంది. కాబట్టి మనం ఇప్పుడు చేసే కృషి అంతా రూపాయికి ఏర్పడిన ఈ దౌర్బల్యం క్రమంగా తొలగిపోయేట్లు మార్చుకోవడమే. అట్టి కృషి ఇప్పటి ఈ చర్య ప్రాతిపదిక కాగలిగితే, దేశము బాగుపడుతుంది: నిజమైన అభివృద్ధిని సాధించగలుగుతాము.

సింహావలోకనం:

రాష్ట్రపతి పాలన: కేరళ నిరాశ

అల్లరిల్లోలానికి అలవాలమైనా అందానికి తక్కువ లేని కేరళను ఒక ఏడాది లేక కొన్ని నెలల క్రితం చూసి వచ్చిన వారు ఇప్పుడు అక్కడి పరిస్థితిని చూసి తమ కళ్ళు, చెవులను తామే నమ్మలేక పోతున్నారు. కేరళ వాతావరణంలో, కనీసం ఒక ప్రధానమైన విషయంలో అంతటి దిగ్భ్రమను కలిగించేవారు వచ్చింది.

కొన్ని నెలలవరకు కేరళ ప్రజలకు రాష్ట్రపతి పాలన వచ్చినట్టు, వారు ఆయన పాలనలో సుఖపడుతున్నట్టు కనిపించింది. కేరళలో రాష్ట్రపతి పాలను ప్రవేశపెట్టక ముందు అక్కడ రాజకీయమైన కుట్రలు సాగుతూఉండేవి. అవి ఎంతో చిత్రమైనవి. ఈకుట్రలవల్ల రాష్ట్రంలో రాజకీయమైన అస్థిరత ఏర్పడటం, మంత్రులు ఎప్పుడు చూసినా మారిపోతూ వుండటం జరుగుతూ వచ్చింది. రాష్ట్రపతి పాలన ఏర్పడటంతో ఈ పీడ అంతా వదిలి శాంతి లభించింది. రాజకీయంగా కేరళకు పట్టుకున్న జబ్బులు వదిలిపోవాలంటే అక్కడ శాశ్వతంగా రాష్ట్రపతి పాలన ఉండాలని, అదే కేరళ ప్రజలకు క్షేమం అని కొంతమంది అనుకోవటం జరిగింది. కాని నేడు ఈ పెద్ద మనుష్యులు తాము భ్రమపడినట్టు తెలుసుకుని విచారంలో మునిగిపోయారు. ఇప్పుడు కేరళలో ప్రజలంగా కనుగొన్న దోరణి రాష్ట్రపతిపాలనకు వ్యతిరేకంగా వున్నది. రాష్ట్రపతి పాలనకన్నా ఏ ప్రభుత్వం పాలించినా, ఆ ప్రభుత్వాన్ని సైతాన్ నడిపించినా సరే అదే నయమని వారు అనుకుంటున్నారు.

కేరళ ప్రజలలో ఇటువంటి మార్పు రావటానికి అనేక కారణాలు వున్నాయి. ప్రజలు ఉన్నదానితో సిగిత్తి పోతూ ఉంటారు. ఇది యథార్థమైన విషయం, అది అలా ఉంచినా రాష్ట్రపతి పాలను పొడిగించాలని నిర్ణయించినవారు కోరి తద్విరుద్ధం తెచ్చుకోవటమైంది. ఎందుకంటే నిర్వచనం ప్రకారం రాష్ట్రపతి పాలన అంటే పరోక్షపు ప్రభుత్వం ఈ ప్రభుత్వం మామూలు నిత్యవ్యవహారాలను మాత్రమే చూసుకుంటూ వుండలి. ఇటువంటి పరిపాలనను అననవరంగా పొడిగిస్తే సమస్యలు తలెత్తుతాయి.

అన్నిటికీమించి కేరళలో అకస్మాత్తుగా రాష్ట్రపతి పాలనలో పని తగ్గిపోయిందంటే అందుకు పూర్తిగా అధికారులు బాధ్యులు. తనికీ, అదుపు ఇలాంటి పేరే లేకపోవటంతో అధికారం యంత్రాంగం మామూలుకన్నా ఎక్కువ పెడసరంగాను, నిరంకుశంగాను తయారైనట్టు కన్పిస్తున్నది. ఇప్పుడు అధికారులను గురించి కేరళలో ఒక ఫిర్యాదు వినబడుతున్నది. నిష్పక్షపాతమైన రాజకీయ పరిపాలనా యంత్రాంగం కలుషితం అయినప్పుడు ప్రజల మనోభావాలు ఎలా వుంటాయో అలా వుంటాయి. అవి నిజంకావని వారికి నిరూపించుకోవాల్సివుంది. పిరి విషయం అలా వుండగా శ్రీ సంబూర్ణిపాద్‌కు కమ్యూనిజానికి శత్రువులైన వారు సైతం లవిసిలిని అంటగట్టలేరు. కలలోకూడా వారు ఆమాటను అనుకోలేరు.

శ్రీ సంబూర్ణిపాద్‌కు, శ్రీ ఏ. కె. గోపాలన్‌కు అసాధారణమైన కీర్తి ప్రతిష్టలున్నాయి. దీనివల్ల కేరళలో తీక్కుక పెట్టేరెండు సంఘటనలు ఏర్పడ్డాయి. అతివాదకమ్యూనిస్టుల చేతుల్లో మితవాదకమ్యూనిస్టు పార్టీ పొందిన పరాజయం ఒకటి . రెండవది అతివాద కమ్యూనిస్టులు దేశద్రోహులు, చైనా అనుకూలురు అనే ఆరోపణలోతుకు నమ్మకం లేదని కేరళవోటర్లు నిరూపించుకున్నారు. కేరళ ప్రజలు సంబంధించినంత వరకు శ్రీ నంబూద్రిపాద్ యొక్క విశిష్ట వ్యక్తిత్వానికి రాజకీయనైపుణ్యానికి ప్రజలలో ఆయనకుపున్న విలువకుబడికి కొంతైనా సాటిరాగల నాయకుడు స్థానికకాంగ్రెసులో లేడు. పైపెచ్చు స్థానిక కాంగ్రెసు నాయకుల పరువు ప్రతిష్టలుతగ్గు స్థాయిలో వున్నాయి. గడచిన పదైనిమిదినంవత్సరాలలోస్థానికకాంగ్రెసునాయకులు తమలో తామే ఒకవొకరు వెన్న పూసుకోవటం వల్ల ఒకదాని తర్వాత ఒకటిగా కాంగ్రెసు ప్రభుత్వాలుపతనం చెందటం ఇవి వారి పరువు ప్రతిష్టలను క్రిందికి దించాయి. అనేకసందర్భాలలో కాంగ్రెసు నాయకులపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. అవి నిజంకావని వారింకా నిరూపించుకోవాల్సివుంది. పిరి విషయం అలా వుండగా శ్రీ సంబూర్ణిపాద్‌కు కమ్యూనిజానికి శత్రువులైన వారు సైతం లవిసిలిని అంటగట్టలేరు. కలలోకూడా వారు ఆమాటను అనుకోలేరు.

శ్రీ సంబూద్రిపాద్‌కు, శ్రీ ఏ. కె. గోపాలన్‌కు అసాధారణమైన కీర్తి ప్రతిష్టలున్నాయి. దీనివల్ల కేరళలో తీక్కుక పెట్టేరెండు సంఘటనలు ఏర్పడ్డాయి. అతివాదకమ్యూనిస్టుల చేతుల్లో మితవాదకమ్యూనిస్టు పార్టీ పొందిన పరాజయం ఒకటి . రెండవది అతివాద కమ్యూనిస్టులు దేశద్రోహులు, చైనా అనుకూలురు అనే ఆరోపణలోతుకు నమ్మకం లేదని కేరళవోటర్లు నిరూపించుకున్నారు. కేరళ ప్రజలు సంబంధించినంత వరకు శ్రీ నందా ఆప్రభ్యాత శ్రీలవత్రాన్ని ప్రదరించే కష్టం లేకుండా చేసుకుని వుండవలసింది.

అర్థికాభ్యుదయం విషయంలోకేంద్రం కేరళను చిన్నచూపు చూస్తున్నదనే భావం కేరళలో విస్తృతంగా వ్యాపించివున్నది. ఇది స్థానిక కాంగ్రెసును నష్టాన్ని అతివాదకమ్యూనిస్టులకు లాభాన్ని తెచ్చి పెడుతున్నది.

• • •

ఎన్నికల ఒప్పందాలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యకు పుళ్ళు పడ్డాం. కాంగ్రెసు తిరువాంకూరు సంస్థ 'కేరళకాంగ్రెసు' స్థానిక కాంగ్రెసు లను విలీనం చేయటానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయనటంలో సందేహం లేదు. ఈతిరుగుబాటుదార్లను పార్టీనుండి ఆరు సంవత్సరాలవరకుబహిష్కరించారు. ఇప్పుడుఈరెండిటి విలీనం చేసే ప్రతిపాదనకుకాంగ్రెసు అధిష్టానవర్గం ఆమోదం యిచ్చింది. కేరళక్ పర్చి శ్రీ మన్నాడ్ పద్మనాభన్ దీనికి గట్టిమద్దతును యిస్తున్నారు. ఇన్ని సదుపాయాలు వున్నప్పటికీ ఈరెండు పార్టీల విలీనం కష్టసాధ్యంగా వున్నది. కాంగ్రెసుతిరుగుబాటుదార్లలో స్వలాభాపేక్షలు తారాడుతాయి. అందువల్ల వారు తాము ప్రత్యేక సంస్థగా వుండటమే లాభదాయకం అనుకుంటున్నారు. అందువల్ల శాసన సభలో, మంత్రివర్గంలో తమకు లభించవలసిన స్థానాలు విలీనం జరిగాక పార్టీ భవిష్యత్తు నాయకుడి ఎన్నిక ఈవిషయాలలో క్రమేపీ కాంగ్రెసు తిరుగుబాటుదార్లు బేరం ఎక్కువ చేస్తున్నారంటే ఆశ్చర్యపోవక్కరలేదు. విలీనం షరతులు, వరిపిని గురించి వివిధ కాంగ్రెసు నాయకులు వేర్వేరుగా మాట్లాడుతున్నారు. శ్రీ కామరాజు, శ్రీమతి గాంధి నాయకులకు మార్గదర్శకంగా కొన్ని సలహాలను రూపొందించారు. కాని జరుగుతున్న పరిస్థితి అయోమయంగా వుంటుందని అనటంలో సందేహం లేదు. ఇదంతా ఎలా వుండగా

మార్కెట్ ధరలు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ : విజయవాడ రీజియన్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 4-6-66 నాడు అందజేసిన ఉత్పత్తి దారులమంతి కొనుగోలుచేసిన టోకు ధరలు క్వింటాళ్ 100 కిలో గ్రాములకు లేక 220పం రిసులు).

ధాన్యం

నంద్యాల	75 కి.	100 కి
విజయవాడ	రు 5.25	47.00
కాకినాడ	—	—
నిజామాబాద్	32.25	47.00
ఆకులు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లిగూడెం	29. 25	39.00
కాకినాడ	—	—
ఆముదాలవలస	29.25	39.00
వుప్పుపప్పు కాటుకలు		
తాడేపల్లిగూడెం	32.25	43.00
నువ్వులు :		
ఆముదాలవలస	32.25	43.00
మిలకోలుకులు		
నెల్లూరు	35.25	47.00

మిల్లుబియ్యం

నంద్యాల	100 కి
విజయవాడ	76.02
కాకినాడ	—
ఆకులు :	
విజయవాడ	63.45
తాడేపల్లిగూడెం	63.45
కాకినాడ	—
ఆముదాలవలస	63.45
వుప్పుపప్పు కాటుకలు :	
తాడేపల్లిగూడెం	63.45
నంద్యాల విజయవాడ	—
నువ్వులు : ఆముదాలవలస	69 73
మిలకోలుకులు నెల్లూరు	76.02

పేరుశనగ

కాయలు : విజయవాడ	136 95
నంద్యాల	158.50
గుంటూరు	—
విజయనగరం	—
వుప్పు పాలకొల్లు	—
నంద్యాల	206.00
గుంటూరు	215.00
విజయనగరం	223 00
పూనే : విజయవాడ	436 10
నంద్యాల	435.00
గుంటూరు	442.40
విజయనగరం	440.00

తిప్పలు

విజయవాడ	78 0
గుంటూరు	—
ఆముదాలవలస	—
మినుములు : విజయవాడ	92 00
గుంటూరు	—
ఆముదాలవలస	78 00
పెసలు : విజయవాడ	13
గుంటూరు	—
ఆముదాలవలస	92.00
కందులు : విజయవాడ	125.00

జొన్నలు

ఆదోని	తెల్ల :	61.21
నంద్యాల	పచ్చ :	50.10

బెల్లం

పిఠాపురం	మొదటిరకం	—
	మూడోరకం	—
నిజామాబాద్	మొదటిరకం	66 00
	మూడోరకం	49.00

జీడిపప్పు

నెల్లూరు ఆనెకోరకం	748.89
దేవరి	681.81
బదబ	661.97
ముక్కలు	571.31

మిర్చి

గుంటూరు	జి. 2 ఒకటవరకు	—
	జి. రెండు 2వరకు	—
	జి. 2. వర్తరకం	—

నెయ్యి

	వట్టిది	దేశవా
గుంటూరులో	—	—

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధర)	కొత్త పి	పాత
విజయవాడ	300 00	—
రాజమండ్రి	—	—
పాలకొల్లు	—	—

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	—
	కూరు	—
	నూనెలు	—
కడపలో	కొమ్ములు	96.0
	దుంపలు	83.00

జనవరి

విజయవగరం	మొదటిరకం	117.89
	రెండవరకం	112.53
	మిగాడవరకం	107.17
ఆముదాలవలస	మొదటిరకం	112.50
	రెండవరకం	104.45
	మూడవరకం	100.50

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూన్ 6

వెండి కిలోగ్రాం	రు 445 00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. —

వేరుశనగనూనె

మద్రాసు పట్టణపిండి చిల్లరగా 100కిలో గ్రాములకు రెండు రు. —

పెరిగిన ధరలకు తగినట్లు కూలి రేట్లు

వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ తీర్మానాలు

విజయవాడ, జూన్ 5: దేశరక్షణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, యింకా అస్సాంలో డిటెన్షన్‌లోవున్న 9 మందిని విడుదల చేయాలని, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కోనేటి మోహన్‌రావు పైన వారంటు రద్దు చేసిన ఆయన అస్తిని, యింటిని ఆయనకు యింకా స్వాధీనం చేయనందుకు నిరసిస్తూ యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం తీర్మానించింది. ఈ సమావేశానికి శ్రీ కోనేటి మోహనరావు అధ్యక్షత వహించారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు పూడ్చులో స్త్రీలకు రోజుకు రు 2.50, పురుషులకు రోజుకు రు 3 లు యివ్వ అందించాలని కోరారు. ఈ కోర్కెను సాధించటానికి వ్యవసాయ కూలిల సమాయత్తం కావాలని రాష్ట్ర సంఘం ఆదేశించింది. మెట్ట ప్రాంతాల్లో కూడ పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు రేట్లు నిర్ణయించబడాలని, కనీస వేతన చట్టాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మెట్ట ప్రాంతాల్లో కూడ పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు రేట్లు నిర్ణయించబడాలని, కనీస వేతన చట్టాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేసింది.

ఆంధ్రదేశంలో కరువుపరిస్థితులను ఎదుర్కొనేందుకు కరువు కార్యక్రమాన్ని ప్రభుత్వం విస్తరించాలని, కూలీలకు పనిముట్లు, ప్రజలకు ప్రభుత్వ డిపోలలో ఆహార దినుసులు సరఫరా చేయాలని గడ్డి కేంద్రాలేర్పరచి పశువుల సంఖ్యనుబట్టి కుటుంబాలకు 6 నెలలకు సరిపోయే గడ్డిని వస్తులు చేయాలని వీటిపెద్దఎత్తునవున్న ప్రాంతాలలో లోంగు సహాయంతో బావులను లోతు చేయించటం, పంపుసెట్లు, ఆయిలు. విద్యుచ్ఛక్తి సరఫరా చేయించాలని అందుకు అవసరమైన అప్పును మంజూరు చేయాలని చిన్న పిల్లలకు సునరి వారికి గంజి కేంద్రాలను, పని పాపలకు పాల కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాలలో కొన్ని చోట్ల అధికంగా పండిన ధాన్యాన్ని యితర ప్రాంతాలకు ఎగుమతి చేయటాన్ని నిషేధించాలని తీర్మానించారు.

ప్రభుత్వ బంజరులో వ్యవసాయం చేస్తున్న వాటిపైన విధిస్తున్న విపరీత జరిమానాలను రద్దుచేయాలని యీ జరిమానాలకు కారణమైన ప్రభుత్వ ఉత్తర్వును రద్దు చేయాలని, గిరిజనులు భూస్వాములు పట్టే వ్యాపారస్తులపై సాగిస్తున్న పోరాటంలో పోలీసులు విధిస్తున్న విచ్ఛంధాలను తొలగించాలని అస్పృశ్యులకు యిస్తున్న రు 50 లను రు 150 లను పెంచాలని తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీయుతులు ఉన్నవ మల్లయ్య, కోండ్రుపుల్లయ్య, గుంటూరు లూనయ్య, రజబ్‌అలి, నందూరి ప్రసాదరావు మొదలగువారు హాజరైనారు.

—o:—

పంచాయతీ రాజ్ కార్యకర్తలకు వర్క్‌షాప్

ప్రత్యేకాధికారి వెలడి

బందరు, జూన్ 5: "పంచాయతీరాజ్య శాఖ ఆదేశంలో రాష్ట్ర స్థాయిలో" మోటారు కార్ల వర్క్‌షాపు నిర్మించే ప్రతిపాదన ఉన్నది. ఈ కేంద్ర కర్మాగారంలో వివిధ స్థాయిలలో ఉపయోగించబడే పంచాయతీరాజ్య కార్ల మరమ్మతులు, పాతవి పనికిరాని పనిముట్లు స్థానే కొత్తవి శీఘ్రగతిని అమర్చుకునే అవకాశం కల్పుతుందని పంచాయతీరాజ్య ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ ఇటీవల జిల్లా పరిషత్ హాలులో జరిగిన పంచాయతీ సమితి అధ్యక్షుల, జిల్లా అధికారుల సమావేశంలో వెల్లడి చేశారు.

వివిధ సమస్యలలో ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చే వరకు వేచియుండక పెక్కు సమస్యలను గురించి చర్చించి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొనే పద్ధతిలో పర్యటిస్తున్న శ్రీ అయ్యంగార్‌తోపాటు, ఉపకార్యదర్శి శ్రీ మైజబోక్ కూడా విస్తృత జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. కొన్ని సమస్యలపై నిర్ణయాలు తీసుకోవటం జరిగింది.

"ఆహార సమస్య తీరేవరకూ మన పథకాలన్నీ వ్యవసాయాభివృద్ధికి దోహదమిచ్చే పద్ధతిలో వుండి, తదనుగుణంగా మాత్రమే ధనం వ్యయపరచాలని" శ్రీ కృష్ణస్వామి అయ్యంగార్, సమితి అధ్యక్షులు, జిల్లాకు విస్తరణాధికారులను హెచ్చరించారు.

కృష్ణాజిల్లాకు చెందినంతవరకు సమితులు నిర్వహించే కార్యక్రమాలను (పశుసంవర్ధక, వీటిలో గన్నవరం, గుడివాడలను ప్రత్యేకంగా పేర్కొన్నారు.

శ్రీ అయ్యంగారు, తమ బృందంతో నేటి ఉదయం పంగిడిపూడి వెళ్లారు. ఆ తరువాత బందరు సమితికార్యాలయం తనిఖీచేశారు. అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు స్వాగతం ఇచ్చారు. అనంతరం అధికార్లతో గ్రామాల్లోని పంచాయతీలు నిర్వహిస్తున్న పద్ధతిని పరిశీలించేందుకు పీఠపల్లెకు వెళ్లారు. (స్వ.వి.)

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జూన్ 4: శ్రీ ఎస్. కాశీ పాండియన్, సబ్‌కలెక్టరుకు 3 వ తారీఖు నుండి 59 రోజులు సెలవు మంజూరు చేశారు.

తూర్పు గోదావరిజిల్లాలో శ్రీ బి. జగన్నాథరావును రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

విశాఖపట్టణంలోని ప్రాంతీయ టూరిస్టు సమాచారాధికారి శ్రీ వి. రాములింగారెడ్డికి 30 రోజులు సెలవు మంజూరు చేశారు.

కాకినాడలోని జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి శ్రీ బి. వాగ్దేవరావును విశాఖపట్టణంలో పబ్లిక్‌రిలేషన్స్‌అధికారి విధులు ప్రాంతీయ టూరిస్టు సమాచార అధికారి విధులు కూడా నిర్వహించేయుకు శ్రీ వి. రాములింగారెడ్డి సెలవు కాలంలో నియమించారు.

రాజేంద్రనగర్ వ్యవసాయ శాఖలో పని చేస్తున్న శ్రీ ఎం. బ్రహ్మనారాయణరావుకు 28 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ కె. ప్రసాదరావును ట్రోణాచలంలో అసిస్టెంటు మేజిస్ట్రేటు పైనలిస్టుగా బదిలీ చేశారు.

నిజామాబాద్ వాణిజ్యపన్నుల అధికారి శ్రీ టి. గోవిందరావుకు 30 రోజులు సెలవు మంజూరు చేశారు.

మహబూబ్‌నగర్ వాణిజ్య పన్నుల అధికారి శ్రీ ఆర్. శ్రీరామరెడ్డికి 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

వాణిజ్య పన్నుల అధికారి శ్రీ డి. భూషణరావుకు 15 రోజుల సెలవు మంజూరయింది.

నెల్లూరు వాణిజ్య పన్నుల అధికారి శ్రీ ఎ. వెంకటయ్యకు 40 రోజుల సెలవు మంజూరు చేశారు.

లాడేపల్లిగూడెం వాణిజ్యపన్నుల అధికారి శ్రీ బి. గోపాలరావుకు 2 నెలలు సెలవు మంజూరు చేశారు.

ట్రేడ్‌యూనియన్లు అక్కు క్రింద పేర్కొనబడ్డ యూనియన్లు రిజిస్టరు చేయబడ్డాయి. మహబూబ్ నగర్‌లోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు వర్కర్సు యూనియన్ కు శ్రీ మురారి దురశెట్టి అధ్యక్షులు, వి. భీమయ్య కార్యదర్శి.

నెల్లూరు జిల్లా లారీ వర్కర్సు యూనియన్‌కు సీతారాంకృష్ణయ్య అధ్యక్షులు సీతారామిరెడ్డి కార్యదర్శి.

యూనిటిలిటి లేబర్ యూనియన్ (ప్రకాశం సెంటర్ ఎంప్లాయీస్ యూనియన్ (హైదరాబాద్) అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి కార్యదర్శి శ్రీ మహమ్మద్‌గౌస్.

ఒంగోలు నేషనల్ టుబాకో కంపెనీ మజ్దూర్ యూనియన్‌కు భృంగారపరపు సీతారామయ్యనాయుడు అధ్యక్షులు, పట్టాల వెంకటేశ్వర్లు కార్యదర్శి.

శ్రీ ఆర్. కె. గోపాల్, (సబ్‌కలెక్టరు సంద్యాల)కు 6వ తేదీనుండి నెం రోజులు సెలవు మంజూరు చేశారు.

హైకోర్టులో 3 వ గవర్నమెంటు ప్లీడరు శ్రీ పి. రామచంద్రారెడ్డి ప్రిన్సిపల్ గవర్నమెంటు ప్లీడరు హోదాలో వ్యవహరించబోతున్నారు.

హైకోర్టులో రెండవగవర్నమెంటుప్లీడరు శ్రీ ఎస్. వి. జి. శంకరరావు ప్రస్తుత కాల పరిమితి అయిందాకా అలాగే వుంటారు. అలాగే హైకోర్టులో అదనపు గవర్నమెంటు ప్లీడరు శ్రీ పి. వీరాస్వామిరావుకూడా.

హైకోర్టులో అడ్వకేటుగావున్న శ్రీ టి. మాధవరెడ్డిని మూడవ గవర్నమెంటు ప్లీడరుగా 5 సంవత్సరాల పాటు నియమించారు.

అనంతపురంలో శ్రీ కె. నంతినాథన్‌ను రెండవతరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీ బి. వి. సూర్యనారాయణమూర్తిని మూడవతరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీ ఎస్. మాధవరావును 3 వ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీకాకుళంజిల్లాలో శ్రీయుతులు టి. ప్రతాప్‌సింగ్, బి. పాత్రో, మజ్జిరావు, పి. పాత్రో, అప్పనదరిపేరులు మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించబడ్డారు.

రాజమహేంద్రవరంలో 1 వ గ్రేడు అదనపు సహాయ జిల్లా ప్రాసిక్యూటర్ శ్రీ ఎం. ఉమామహేశ్వరరావుకు 24 రోజులు సెలవు మంజూరు చేశారు.

హైదరాబాద్‌లోని మొక్కల రక్షణ శిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ శ్రీ డి. సీతామహాలింగానికు 24 రోజులు సెలవు మంజూరయింది.

శ్రీ వి. కె. జాన్ (సైకిల్కర్రు) కు 21 రోజుల సెలవు మంజూరు చేయబడింది.

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు మాజీ రంగాచెంబెంటు శ్రీ ఎం. ఎ. షేషవుల్లాఖాన్‌కు 62 రోజులు సెలవు మంజూరు చేయబడింది.

పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీ జి. రామమోహనరావును మూడవతరగతి మేజిస్ట్రేటుగా నియమించబడ్డారు.

పశ్చిమగోదావరిజిల్లా పోలీసు మాజీరంగాచెంబెంటు శ్రీ పి. వెంకటరమణారెడ్డిని హైదరాబాదులో పోలీసు డిప్యూటీకమిషనర్‌గా నియమించారు.

హైదరాబాద్‌లో పోలీసు డిప్యూటీ కమిషనర్‌గావున్న శ్రీ కె. రామకృష్ణారావుని పశ్చిమగోదావరిజిల్లా పోలీసు మాజీరంగాచెంబెంటుగా నియమించబడ్డారు.

నెల్లూరు జిల్లాలో శ్రీ కె.మహబ్రహ్మేశ్వరరావును మొదటితరగతిమేజిస్ట్రేటుగా నియమించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీ జి. రామమోహనరావును మూడవతరగతి మేజిస్ట్రేటుగా నియమించబడ్డారు.

అగ్నిప్రమాదంలో కొంపగోడూ కోల్పోయి మిగిలిన సామాన్లతో దేవస్థానంలో తలదాచుకుంటున్న గుంటూరు ఆనందతీర్థ అగ్రహారం పౌరులు.

నాల్గవ ప్రణాళికకు సోవియట్ సహాయం: స్థూలంగా ఒప్పందం

పాశ్చాత్య దేశాలతో ఏర్పాటు ప్రతిబంధకం కాకపోవచ్చు

మాస్కో, జూన్ 4 : భారతదేశం నాల్గవ ప్రణాళికకు రష్యా సహాయాన్ని గురించి, స్థూలంగా ఉభయదేశాల మధ్యను అంగీకారం కుదిరి ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ సహాయాన్ని భారతదేశం ప్రపంచ బ్యాంకుతోను, ఇతర పాశ్చాత్య దేశాలతోను చేసుకునే సహాయ ఒప్పందాలకు ఎటువంటి సంబంధమూలేదు. ఈ ఒప్పందాలను గురించి రష్యా ఏ విధమైన అభ్యంతరాన్ని ప్రదర్శిస్తున్న పద్ధతి అంతగా గోచరం కావడంలేదు.

ఇప్పుడు స్థూలంగా కుదిరిన ఈ ఒప్పందం తాలూకు వివరాలన్నీ ఇంకా మంత్రులు జరపవలసి ఉంది. అయితే నాల్గవ ప్రణాళికకు సోవియట్ రష్యా సమకూర్చే సహాయం మూడు ప్రణాళికలకు ఆ దేశం సమకూర్చిన సహాయం అంత స్థాయిలోను ఉండవచ్చునని పరిశీలకులు చెబుతున్నారు. బోకారో ప్రాజెక్టు విషయంలో ప్రస్తుతం ఉన్న చిల్లర వివరాలు పరిష్కారం అయితే అప్పుడు భారత్ రష్యాసమకూర్చే సహాయం అధికం కావచ్చునని కూడా భావించబడుతున్నది.

ఇతర దేశాలతో భారతదేశం యొక్క ఆర్థిక సంబంధాలు, వ్యాపార సంబంధాల విషయంలో రష్యాకు ఆసక్తి అధికంగా ఉండటం సహజమైన విషయమే. ఇటువంటిఆసక్తిని ఆ దేశం అదే నుంచీ కూడా చూపిస్తూ ఉన్నది. అయితే భారతదేశానికి ఇతర దేశాలతో, ముఖ్యమైన సహాయం చేస్తున్న దేశాలతోఇటువంటి సంబంధాలు ఉన్న కారణాన్ని పురస్కరించుకొని సోవియట్ తన సహాయం విషయమై ఎటువంటి ప్రతిబంధకాలను పెట్టి వుంచలేదు. ఆరమరికలు చూపలేదు.

భారతదేశం ఆర్థిక విధానాలను గురించి రష్యా సంజాయిషీ కోరినదని భారతదేశంలో కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను చూచి ఇక్కడివారు ఆశ్చర్యం చెందుతున్నారు. భారత దేశాన్ని రష్యా ఏమంటే సంజాయిషీ ఏమీ కోరి ఉండలేదని గట్టిగా చెప్పవచ్చు. ఒకవేళ ఏమి వివరణనన్నా కోరితే, అనిమూలాలు దొరకటానికి దవుత్యమార్గాల ద్వారా మాత్రమే కొనసాగి ఉంటాయి. ఆ స్థితిని మాత్రం దాటి ఉండవు.

భారతదేశం ఇతర దేశాలతో ఏర్పాటు చేసుకుంటున్న ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణంసమస్యలకు సంబంధించి రష్యాతో కొంత ఆందోళన కల్గుతున్నమాట నిజం. అయితే ఈ వ్యవహారాన్ని భారత ప్రభుత్వం రష్యాకు చక్కగా వివరించి చెప్పినట్టు తోస్తున్నది. పరిస్థితులు అట్లా వచ్చి, ఎరువుల కర్మాగారాలు సంబంధిత ఒప్పందాలను ఆ విధంగా చేసుకొనక తప్పలేకని భారత ప్రభుత్వం రష్యాకు తెలియజెప్పింది. అంతేకాక, ఈ ఏర్పాట్ల మూలంగా ప్రభుత్వ విధానాలలో వచ్చిన పెద్ద మార్పు గూడా ఏమీ లేదని తెలియజేసింది. క్యూబాలు ఈ సమాధానంతో సంతృప్తి పడినట్లు తోస్తున్నది. ఇప్పుడు భారతదేశానికి రష్యా స్వయంగా సహాయం చేయగల ఎత్తులేదు. అందువల్ల భారత ప్రభుత్వం సమాధానాన్ని వారు శంకిస్తున్నట్లు లేదు.

భారత్—అమెరికా సమిష్టి విద్యాసంస్థ సమస్యపై భారతదేశంలో కొనసాగుతున్న చర్చను క్యూబాలు అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. భారత విద్యాశాఖ్తులు, ఇంకా ఇతరులు ఈ పథకాన్ని గురించి చేసిన విమర్శలను, వెల్లడించి ఉన్న అభిప్రాయాలను రష్యాలోని పత్రికలు ప్రకటిస్తున్నాయి. అంతేగాక, ఈ పథకాన్ని గురించి యే విధమైన వ్యాఖ్యానాన్ని ప్రకటించడంలేదు. కాని మాస్కోలోప్రచురుడు మాత్రం కొంత శంకను, కొంచెం అనుమానాన్ని రష్యాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇటువంటి అన్నివిషయాలలో రష్యా ఎట్టిట్టుగా ఏమీ వ్యవహరిస్తున్న తొరణి కన్పించడంలేదు. భారతదేశంలో గట్టి స్నేహాన్ని బంధాలను పెంపొందించుకొనడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఈ విధానాన్ని రష్యావూర్వులు నుంచీ అనుసరిస్తున్నది. అందులో ఎటువంటి మార్పుగాని లేదు. భారతదేశం ఆ ఆర్థిక విధానాలను గురించి రష్యా ఏవో శంకలను ప్రకటిస్తున్నదని కొందరు అంటున్నారు. గాని, అది ఏమీ ఇప్పుడు కన్పించలేదు. తూర్పు ఐరోపా రాజ్యాల తరువున కూడా భారతదేశానికి రష్యా కొన్ని శంకలను వ్యక్తం చేసిందన్న ప్రచారం ఒకటి పొగుతున్నది. ఇది మరీ విచిత్రంగా ఉన్నట్టు భావించబడుతున్నది. ఇతర దేశాల అభిప్రాయాలు విషయాలను చేరవేయడానికి రష్యా ఎంతకు ఉపకరణం కావలసిఉంటుంది? అని ఇప్పటివారు ప్రశ్నిస్తున్నారు. ఆ దేశాలకు భారతదేశంలో తటస్థ సంబంధాలు ఉన్నప్పుడు యీ అగాధాలకు కారణం ఏమి వచ్చింది అంటున్నారు. (స్వ. వి)

క్రీడారంగం:

తణుకులో బాస్కెట్‌బాల్ పోటీలు

గుంటూరు, హైదరాబాద్, సెంట్రల్‌రైల్వేజట్లు సెమీఫైనల్స్‌కు చేరిక

తణుకు, జూన్ 6 : శ్రీ నిడదవోలు వెంకట్రామయ్య అఖిలభారత బాస్కెట్‌బాల్ పోటీలు మొన్న 3వ తేదీన డా. డి. గోపాలకృష్ణమూర్తిగారు జాతీయజెండా ఎగురవేయడంతో ప్రారంభించబడినవి. శ్రీ వై. ఎస్. ఆర్. కోటేశ్వర్రావు అసోసియేషన్ జెండా ఎగురవేశారు. స్వర్గీయ వెంకట్రామయ్య చిత్రపటాన్ని శ్రీ వారణాసి సుబ్బారావు ఆవిష్కరించారు. దాక్టరు డి. గోపాలకృష్ణమూర్తి టోర్నమెంట్సును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం క్రీడా జట్ల మధ్య పోటీ ప్రారంభమైనది.

డి. యస్. అండ్. ఏస్టాప్ క్లబ్బు సామర్లకోట జట్టు యస్. కె. ఆర్. సి. అమలాపురం జట్టును 67—38 పాయింట్ల తేడాతో వోడించింది.

ఆంధ్ర అసోసియేషన్ తణుకు జట్టు యంగ్ బాయస్ జట్టు శ్రీకాకుళం వారిని47.31తేడాతో, ఏలూరు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జట్టువారు అతిలెట్టు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఏలూరు జట్టును 51—29 పాయింట్లతోను వోడించారు.

సెంట్రల్ రైల్వే బాల్‌గుడా వర్కుషాపు సికింద్రాబాదుజట్టువారు అతిలెట్టు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జట్టుకు చక్కని పోటీ జరిగింది. స్కోరు 61—59 సికింద్రాబాదు జట్టులో శ్యామ్‌లక్ 21 పాయింట్లు లెక్కే పోర్టు 14 పాయింట్లు తెచ్చారు. గుంటూరుజట్టులో సామయ్య, వెంకట్రావు, పాంబశివరావు ప్రత్యర్థుల్ని అడుగడుగున ఎదుర్కొన్నారు. ప్రతి నిముషంలోనూ 2 పాయింట్ల స్కోరు లేదాతో ఒక నిముషంలో గుంటూరు లీడు చేస్తే మరో నిముషంలో సికింద్రాబాద్ లీడ్ చేసి ఆట ఆసక్తిదాయకంగా నడిచింది. చివరకు ఆ 2 పాయింట్ల తేడాతో విజయం సెంట్రల్ రైల్వేకు వరించింది. వీరు సెమీ ఫైనల్స్‌కు చేరారు.

డి. ఎస్. వి. స్టాప్ క్లబ్బు సామర్లకోట జట్టు డిస్ట్రిక్టు ఒలింపిక్ అసోసియేషన్ (కాకినాడ జట్టును 40.26 పాయింట్లతో వోడించింది.

వాల్తేరు లేదిన జరిగిన పోటీలో సైదుం. పి. వి. గంటూరు జట్టువారు ఆంధ్ర అమెచూర్బు జట్టుకు జట్టువారిని 83.45 పాయింట్ల తేడాతో వోడించారు. వారు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

పిటి కాలేజీ వోల్టు బాయిస్ అసోసియేషన్ హైదరాబాదు జట్టువారు ఏలూరు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జట్టువారి 30—18 పాయింట్లతో వోడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు. (స్వ. వి)

ఫుట్‌బాల్‌లో జనియాజట్టుపై షెఫీల్డ్ విజయం

కొలంబోపూర్, జూన్ 6 : ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలో షెఫీల్డ్ జట్టు నిన్న జనియా జట్టును 5—1 గోలులతో వోడించింది.

జనియా జట్టులో ఇర్షాయిల్‌సింగ్ ప్రతిభావంతంగా ఆడి షెఫీల్డ్ దాడిని తిప్పికొట్టగా ప్రతిఘటించాడు. ఆ జట్టులోని, యువరాజ్ (గోల్) కిషోర్‌సింగ్ (కారియా)బాలకిషన్(వియల్నాం) రాంగ్ కిషాయి (పోర్టుగీసు)లు బాగా ఆడారు.

షెఫీల్డ్ జట్టులో మిగ్‌సన్ ఎల్లిస్ లాడ్‌ఫుల్, మాలిరగేలు మంచి నైపుణ్యాన్ని చూపించారు.

కామన్వెల్త్ పోటీలకు భారతీయ జట్టు

పటియాలా, జూన్ 6 : కామన్వెల్త్ ఆటల పోటీలో పాల్గొనే నలుగురి భారతీయ జడిలు.

తాష్కెంట్‌కు నాల్గవ పెద్ద భూకంపం దెబ్బ

మాస్కో, జూన్ 5: నేటి తెల్లవారుఝామున తాష్కెంట్ నగరాన్ని నాల్గవ సారి పెద్ద భూకంపం కుదిపి వేసింది. అయితే ప్రస్తుత వ్యవధిలో యీ ప్రకృతి వైపరీత్యం యీ నగరాన్ని తాకడం యిది నాల్గవ సారి.

ఈ భూకంపం నేటి తెల్లవారుజామున భారత కాలమాన ప్రకారం 2—30 గంటలకు సంభవించింది. దీనివల్ల నగరం పంపిణీ వ్యవస్థలు భారీగా ఇనుములో ఎక్కువ భాగం కూలి పోయాయని టాస్ ప్రకటించింది.

ఇంత వరకు సంభవించిన భూకంపాలన్నీ 2 అక్షరాల పండ్రెండు రిక్టరు స్కేలు మీద కొలవబడ్డాయి.

ఏప్రిల్ 26, మే 10, మే 26న సంభవించిన భూకంపాలన్నీ ఆదివారం ప్రకటన వచ్చినదిగా 8 మంది ప్రజలు మరణించారు. పెద్దయెత్తున ధ్వంసం జరగలేదు.

అయితే నేటి భూకంపం వల్ల జైనందిన జీవితం పూర్తిగా స్తంభించిపోయిందని టాస్ ప్రకటించింది.

ఇంతవరకు విస్తరించిన కంపాలు 460 దాకా యీ నగరం ఒక్క 5 వారాల కాలంలో చవిచూసింది. ఒక పౌరుడు తాష్కెంట్ జీవితం తుప్పుతు ఒంటె మూపు మీద కూర్చున్న రీతి ఉన్నదని వ్యాఖ్యానించాడు.

30 మే మంది మరణించిన ప్రాంతాలను వారి చేసి వెళ్లిపోవల్సి వచ్చింది. అయితే ఒక వెంట కార్మికులు భవనాలను పునర్నిర్మిస్తూనే ఉన్నారు.

కాంగో మాజీ మంత్రుల ఉరి

అమెరికాపై చైనా ఆరోపణ

పీకింగ్, జూన్ 5 : లియోపాల్డ్ విల్‌లో కాంగోమాజీమంత్రుల ఉరితీతలో అమెరికాకు సంబంధమున్నదని చైనా ఆరోపించింది.

"ఇది కేవలం అమెరికన్ల వలన వారు లకు, బెర్జియం వలసవాదులకుల ఔదార్యాన్ని ప్రతిబింబించే పాటకం."

కాంగో—బ్రెజెవిల్ నుంచి చైనా వార్తా సంస్థకు వారి విశేషాలు పంపిన వార్తలలో పేర్కొన్నారు.

"ఈ మొబుటూ ప్రభుత్వం, అమెరికా కలిసి బ్రహ్మాండమైన ప్రచారంలో కింబాన్ముగ్గురు అనుయాయులతో ఉరితీయడం కేవలం శేండు ప్రధాన లక్ష్యాలతో చేయబడ్డదని చైనా వాదన.]

"దీనివల్ల బెర్జియం ప్రభావం కాంగో లియోపాల్డ్‌విల్ మీద తగ్గిపోతుంది." ప్రజలలో ప్రబలి ఉన్న అభిప్రాయాలను బెర్జియం మీదకు త్రిప్పి కొట్టడం,

ఈ ఉదంతంలో బెర్జియం రాయబార కార్యాలయాన్ని ఖాళీచేసి, రవుత్యవర్గ ఉద్యోగిని ఒకర్ని బహిష్కరించడం గమనార్హమని ఆదే సమయంలో అమెరికా రాయబార కార్యాలయాన్ని ప్రవేశించడం జరిగాయని అని సమన్వేషా వార్తా సంస్థ వెల్లడి చేసింది.

అటాంగ్రాను విన్న ఇక్కడ ఎన్నికలేశారు. బీప్‌సింగ్, గురుచరణ్‌సింగ్, ప్రవేశ్ కుమార్, సర్దార్‌సింగ్, సీక్వారా, కె. పవన్ అజీత్‌సింగ్ ప్రభృతులు ఈ జట్టులో ఉన్నారు.

లండన్‌లో శ్రీ స్వరణ్ సింగ్

బ్రిటిషు మంత్రులతో చర్చలు: స్వదేశానికి పయనం

లండన్, జూన్ 5—భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, బ్రిటిషుకామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్థర్ బాటమ్‌లీతో నేడు గంటకు పైగా సంభాషణలు జరిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్ పారిస్‌నుంచి మూడు రోజులక్రితం ఇక్కడకు వచ్చారు. ఛార్జ్ స్వదేశం బయలుదేరుతున్నారు.

టుక్కూరాలనాడు, శ్రీ స్వరణ్‌సింగ్ బ్రిటిషు ప్రధాన మంత్రి శ్రీ విల్సన్‌ను కలుసుకొన్నారు.

లార్డు చాన్సలర్ (బ్రిటిషు న్యాయశాఖ మంత్రి) లార్డుగార్డినర్‌ను విదేశాంగమంత్రి మైకేల్ స్టీవార్డ్‌ను కూడా ఆరోజే కలుసుకొన్నారు.

అగ్నిప్రమాదాలనుండి శాశ్వత రక్షణ

డా॥ కె ఎల్. రావు ప్రకటన

విజయవాడ, జూన్ 6—భారత ప్రధాని విశేషంగా అన్ని బాధితులకు ఎక్కువ స్థాయిలో పరిహారమిచ్చి, అన్ని ప్రమాదాలనుండి శాశ్వ

కనపడుటలేదు

మాతుమారుడు సుధాకరరావు అను 14 పంచవత్సరముల వయస్సు కలిగి, ఎర్రగా, మంద పరిగా, సుమారు 4 అడుగుల ఎత్తు, సమా ఛాయము చెప్పలేడు. నమ్మరుగ్రావు, కాకినిక్కరు, తెల్ల అరచొక్కా, రెండురోజులుగా కనపడుట లేదు. ఆచూకీ తెలిసినవారికి బహుమానము.

పాలువాది రాఘవులు,
8-3-6-66 | గాంధిబజారు, మార్కాపురం.

ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలలో గల వివిధ కోర్సులయందు ప్రవేశములకై దరఖాస్తులు ప్రిన్సిపాల్ వారిచే సక్రమయి చేయబడిన నిర్ణీత ప్రింటెడ్ దరఖాస్తు ఫారములలోనే 25-6-1966 తేదీనగాని లేక అంతకుముందుగా గాని దాఖలు చేయవలెను. చదువదలచిన ఒక్కొక్క కోర్సునకు వేర్వేరు దరఖాస్తు ఫారములు ఉపయోగించవలెను.

వాల్తేరునందలి ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీలలోగల (యూ క్రింద తెలుపబడిన) వివిధ కోర్సులలో ప్రవేశము పొందుటకు కావలసిన దరఖాస్తు ఫారములు, ప్రిన్సిపాల్ కొరకు అర్జీలను ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు వారికి మాత్రమే పంపవలెను. పదరు అర్జీతో దరఖాస్తుదారుడు (i) 10"x4" పరిమాణముగల స్వంత అడ్రసు, 20 పైసలు పోస్టలు స్టాంపులుగల కవరును. (ii) ప్రిన్సిపాల్, ఎ. యు. కాలేజెస్, వాల్తేరు (వారి ఆఫీసు హోదాలో మాత్రమే పంపవలెనుగాని పేరునకు పంపరాదు) వారికి చెల్లింపబడ్డట్లు రు. 1/— (ఒక రూపాయి మాత్రమే) విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డరు, వాల్తేర్ పోస్టాఫీసులో చెల్లింపబడునట్లుగా ఒక్కొక్క దరఖాస్తు ఫారముయొక్క విలువక్రింద, జతపర్చి పంపవలెను. ఈ పోస్టల్ ఆర్డరు 1966 మే 1—వ తేదికి ముందుగా తీసియుండరాదు. మరియు ఆ ఆర్డరుమీద తేదీలు దిద్దియుండ కూడదు. తమ అర్జీలో అభ్యర్థులు తమయే కోర్సునందు ప్రవేశింప గోరుచున్నారో స్పష్టముగా వ్రాసియుండవలెను.

పైన తెలిపిన రెండు ఎన్‌క్లోషర్లు లేకుండా పంపిన అర్జీలు గమనింపబడవు. అనగా: (1) స్టాంపులు అంటించిన స్వంత అడ్రసుగల కవరు. (2) దరఖాస్తు ఫారము ఖరీదు (ఒకరూపాయి పోస్టల్ ఆర్డరు.)

వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలలో చదువుటకు గల కోర్సుల వివరములు:

1. ఇంజనీరింగ్: (i) 5 సంవత్సరముల అండర్‌గ్రేడ్ ఇంజనీరింగ్ (ii) సివిల్ ఇంజనీరింగులో మూడు సంవత్సరముల డిప్లమా కోర్సు (iii) సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులలో వరుసగా 2 సంవత్సరముల (i) 5 యేళ్ల ఇంటర్ మీడియట్ ఇంజనీరింగ్ (ii) ఎం. టెక్.
2. సైన్సు: (i) 4 యేళ్ల ఇంటర్గ్రేటెడ్ బి.సార్క్ (ii) ఎం.సార్క్.
3. లా: (i) బి.ఎల్. (ii) ఎం. ఎల్.
4. కామర్స్: (i) ఎం. కామ్. (ii) ఎం. బి. ఎ. (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్)
5. ఆర్ట్స్: ఎం. ఏ. డిగ్రీ ఈ క్రింది కోర్సులలో కలదు: (i) తెలుగు (ii) ఫిలాసఫీ (iii) హిస్టరీ (vi) పొలిటికల్ ఇండియన్ హిస్టరీ & ఆర్కియాలజీ (v) పొలిటిక్స్ (vi) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (vii) ఎకనమిక్స్ (viii) ఇంగ్లీషుభాష & సాహిత్యము (ix) సంస్కృత భాష & సాహిత్యము (x) తెలుగు భాష & సాహిత్యము (xi) హిందీభాష & సాహిత్యము (xii) సోషల్‌వర్క్ (xiii) సోషియాలజీ (xiv) అంత్రోపాలజీ (xv) అప్లయిడ్ ఎకనమిక్స్.
6. సైన్సు: ఈ క్రింది బ్రాంచీలలో ఎం.ఎస్.సి., డిగ్రీ. (i) మేథమాటికల్ ఫిజిక్స్ (ii) ఫిజిక్స్ (iii) న్యూక్లియర్ ఫిజిక్స్ (iv) కెమిస్ట్రీ (ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్, అనలిటికల్, న్యూక్లియర్ కెమిస్ట్రీలయందు పైనుల శేషన్) (v) బాటని (vi) జువాలజీ (vii) జియాలజీ (viii) స్టాటిస్టిక్స్.
7. ఎన్.సి.సి. టెక్: ఈ క్రింది సబ్జెక్టులలో (i) అప్లయిడ్ ఫిజిక్స్ (ii) జియో ఫిజిక్స్ (iii) పెటియోగ్రాఫీ & జనోగ్రఫీ (iv) అప్లయిడ్ జియాలజీ,
8. పోస్టు గ్రాడ్యుయేట్: కో ఆపరేషన్ మరియు రూరల్ స్టడీస్‌లో డిప్లొమా కోర్సు
9. ఈ క్రింది సబ్జెక్టులలో డిప్లొమా కోర్సులు: (i) లైబ్రేరియన్ షిప్, (ii) హిందీ, (పార్ట్ టైమ్ కోర్సు), (iii) ఫ్లై టైటింగ్ (పార్ట్ టైమ్ కోర్సు), (iv) ఫ్లై డైరెక్షన్ (పార్ట్ టైమ్ కోర్సు), (v) లక్షింగ్ (పార్ట్ టైమ్ కోర్సు).

అర్. రామనాథం,
ప్రిన్సిపాల్,

ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు.

గమనిక: అభ్యర్థులకు దరఖాస్తు ఫారములు 1 జూన్, 1966 నుండి పంపబడుతున్నవి.

స్వయం సమృద్ధి సాధనకు రూపాయి విలువ తగ్గింపు

ధాన్యాలు, ఎరువులు, కిరోసిన్, డీసెల్ నూనె ధరలు పెరగవని శచీన్ చౌదరి హామీ

న్యూఢిల్లీ, జూన్ 6:

రూపాయి మారకం విలువ తగ్గించిన ఫలితంగా ఆహార ధాన్యాలు, ఎరువులు, కిరోసిన్, డీసెల్ నూనె ధర పెరుగబోవని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధురి నిన్న రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

కిరోసిన్, కొబ్బరి, పత్తి మొదలైన ముడి పదార్థాలను ఇతోధికంగా దిగుమతి చేసుకొని, ఈ వాడకపు వస్తువులు సమృద్ధిగా అభ్యమయ్యేటట్లు చేయటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ అంశాలపై రానున్న రెండు వారాలలో అధికార ప్రకటనలు జారీ కానున్నవి.

"ద్రవ్యోల్బణపు ఒత్తిడులను అరికట్టడానికై మనందరం దృఢ సంకల్పంతోను క్రమశిక్షణతో వ్యవహరిస్తే రూపాయి విలువ తగ్గింపు అనేది స్వయం సమృద్ధి సాధన కృషిలో ప్రధానమైన చర్య కాగలదు." అని ఆయన అన్నారు.

శ్రీ చౌధురి తమ ప్రసంగంలో యింకా యూ క్రింది అంశాలు తెలిపారు:

మన ఆర్థిక వ్యవస్థ పురోగతికి, పటిష్టతకు ప్రభుత్వం ప్రధానమైన పెక్కు చర్యలు గైకొన్నది. 18.66 గ్రాముల బంగారం విలువ 100 రూపాయలు, ఇకపై 11.85 గ్రాములే 100 రూపాయిలు ఖరీదు కలిగి ఉంటుంది. తత్ఫలితం రూపాయి మారకం విలువ 36.5 శాతం తగ్గుతుంది. ఒక డాలరు ఇప్పుడు 4.76 రూపాయిలకు సమానం. ఇకపై 7.5 రూపాయిలకు సమానం మవుతుంది. ఆలాగే ఒక పౌండ్ మారకం విలువ 13 రూపాయల నుంచి 21 రూపాయిలకు పెరుగుతుంది. దీనికి అనుగుణంగా మరి పెక్కు చర్యలు గైకొనటం జరిగింది. ఈ చర్యలు అవశ్యకమైనవి. ఇవి మన ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతాయి.

రూపాయి మారకపు విలువ అనేదాని పైననే విదేశీ ద్రవ్యానికి ఏ రేటున రిజర్వు బ్యాంకు రూపాయిలలో చెల్లిస్తుందనేది ఆధారపడి ఉన్నది. అంతేకాక, రూపాయలకు ఏ రేటున విదేశీ ద్రవ్యాన్ని లభించేస్తుందనేది కూడా దానిపైననే ఆధారపడి ఉన్నది. మారకపురేటు అంటే ఆచరణలో విదేశీ ద్రవ్యపు విలువ అని భావించవలసి ఉంటుంది.

ఈ విధంగా చూస్తే ఇది కూడా తదితర వస్తువుల ధరలకంటే తదితర వస్తువుల ధర మారిరిగానే విదేశీ ద్రవ్యపు మారకపు రేటును కూడా ఆర్థిక కారణాల దృష్ట్యానే నిర్ణయించ వలసి ఉన్నది. నేటి ఆర్థిక పరిస్థితులనే అది ప్రతిబింబించవలసి ఉన్నది. ఆ విధంగా మాత్రమే అది మనరుల సద్వినియోగం అనే ప్రధాన లక్ష్యానికి తోడ్పడుతుంది. ఆ వాస్తవిక దృష్టితో నిర్ణయించిన ధర ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూర్చ గలదు.

ఈ మధ్య రూపాయకు ఉన్న విలువ 10 సంవత్సరాల క్రితం ఉన్నంత లేదనడం నిర్వివాదాంశం. కొన్నేండ్లుగా దేశంలో ధరలు పెరుగుతూ వచ్చాయి. 10 సంవత్సరాల క్రితం కన్నా ధరల స్థాయి 80 శాతం హెచ్చుగా ఉన్నది. కాని 1949 నుంచి అధికారికంగా రూపాయి మారకం విలువ మాత్రం మార్పులేకుండానే ఉన్నది. అయితే ప్రధాన రాజ్యాలలో ధరలు ఈ పేరకు పెరగలేదు. తత్ఫలితంగా మన ఎగుమతులకు అవరోధం ఏర్పడుతున్నవి. దానికి తోడుమనం ఎగుమతులను మారకద్రవ్యార్జనను పెంపొందించుకోవలసిన అవశ్యకత పెరిగింది. అందుకై ఇటీవల సంవత్సరాలలో పెక్కు చర్యలు గైకొనటం జరిగింది. కాని వాటివల్ల ఫలితం స్వల్పంగానే ఉంటూ వచ్చింది. మన ఇబ్బందులు తాత్కాలికమైనా ఉంటే పరిస్థితి చక్కబడి ఉండేది. మన ఇబ్బందులు మనుషులకైనవి. జపాన్లకు పూర్వం ఉన్నట్టి స్థాయికి ధరలు తగ్గించుటనేది అసాధ్యం. మనలో ప్రతి ఒక్కరం క్రమ శిక్షణతో ఇతోధిక కృషి చేస్తే ధరలు ఇంకా పెరగకుండా నివారించవచ్చు.

అందుచేత తాత్కాలిక చర్యలనే గ్రామ సాగించినందువల్ల ప్రయోజనంలేదు. ఈ తాత్కాలిక చర్యల ద్వారా దిగుమతులను నిరుత్సాహపరిచి ఎగుమతులను ప్రోత్సహించాలని యత్నించటం జరిగింది. అయితే ఈ తరుగు పరిస్థితిని కొనసాగనీయజాలము. దానికి వనరులలో లోయిలేని వంటి ప్రోత్సాహక పథకాలు ప్రత్యామ్నాయం. కాని వాటివల్ల, బడ్జెట్‌పై ఒత్తిడి అధిక మవుతుంది. అంతేకాక మన ఎగుమతి చేసే దేశాలు ప్రతికార చర్యలు గైకొనే అవకాశం ఉన్నాయి.

అందుచేత మన దిగుమతులను పునరుద్ధరించుకోవటానికి, పోటీ చేయుటానికి తగిన పాటవం వాటికి కల్పించటానికి సుస్థిరమైన పర్యాయము మనం రూపొందించుకోవలసి ఉన్నది. రూపాయి మారక విలువ తగ్గింపువల్ల ఆ ఫలితమే తేజరుతుంది. 100 డాలర్లు అర్జించిన ఎగుమతిదారుడు, ఇదివరలో 476 రూపాయిలను పొందితే, ఇకపై 750 రూపాయలు పొందవచ్చు. మన ఎగుమతులకు ఇది ఎంతగా ప్రోత్సాహం కలిగిస్తుందో వూహించవచ్చు. అంటే ఎగుమతులకు ఉద్దేశించిన పరిశ్రమలలో పెట్టుబడులు తోడికంగాక సమకూడుతాయి. దాని ఫలితంగా మన ఎగుమతుల పాటవం అధికమవుతుంది. ఇప్పటి స్థిరమైన స్థానం కలిగి ఉన్న ఎగుమతులకు ఈ అదనపు ప్రోత్సాహం అవసరం. అందుచేత వాటిపై ఎగుమతి సుంకాలు విధించటం జరుగుతుంది.

మారకం విలువ తగ్గింపు వల్ల దిగుమతులకు మారుగా స్వదేశీ సరుకుల వాడకం పెరుగుతుంది. మన దిగుమతుల విలువ (రూపాయలలో) పెరుగుతుంది. అందుచే మనం ఇప్పుడు దిగుమతి చేసుకొంటున్న సరుకులను ఉత్పత్తి చేసే స్వదేశీ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టటం లాభకరంగా పరిణమిస్తుంది. పరిశ్రమలలోనే కాక, వ్యవసాయంలో కూడా అదే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విధంగా దిగుమతుల తగ్గింపు, ఎగుమతుల హెచ్చింపు చేకూరి, స్వయం సమృద్ధి సాధన త్వరితంగా సాగుతుంది.

ద్రవ్యమారకపు కొత్తరేట్లు ఎగుమతి, దిగుమతులకే కాక ద్రవ్యం మార్పిడికి, లోహపుకారి లావాదేవీలకు వర్తిస్తుంది. భారత్‌కు ద్రవ్యాన్ని పంపటానికి ప్రోత్సాహం చేకూరుతుంది. విదేశాలకు భారత్ నుంచి ద్రవ్యం తరలింపును నిరుత్సాహపరిచినట్లు అవుతుంది. అంతేకాక దేశంలో మారక ద్రవ్యాన్ని కొత్తగా తీసుకు వచ్చే స్టైపేటు పెట్టుబడిదారులకు రూపాయలలో రాబడి హెచ్చుతుంది. విదేశీ పెట్టుబడిదారులు రాయల్టీలు, లాభాలను స్వదేశాలకు తరలించటం దానికదే తగ్గిపోతుంది. విదేశీ యాత్రికులకు భారత్ పర్యటన ఆకర్షణీయ మవుతుంది. అలాగే భారతీయులకు విదేశ పర్యటన ఖర్చు పెరిగి ఆనాకర్షణీయ మవుతుంది.

రూపాయి కొనుగోలు విలువ తగ్గిన ఫలితంగా ఆర్థిక రంగంలో నంఘ వ్యతిరేక దోరణలు ప్రబలి విస్తృతమైనాయి. మారక విలువ తగ్గింపు ఫలితంగా దొంగ రవాణా, దిగుమతి చేసుకొన్న సరుకులు విలువ హెచ్చుగాను, ఎగుమతి చేసుకొన్న రసకుల విలువ తక్కువగా చూపి మారక ద్రవ్యం అపహరించటం వంటి చర్యల వల్ల లాభాలు క్షీణించి, అట్టి పోకడలు తగ్గు ముఖం పడతాయి.

విదేశీ ఋణాల విలువ కాని, వాటిపై వార్షిక రాగానే సింహళ ప్రభుత్వం గతరాత్రి ఆర్థికపర సమావేశాన్ని జరిపింది. సింహళ ఆర్థిక వ్యవస్థపై భారత వర్తక ప్రభావాన్ని గురించి కలిగించడానికి మంత్రి వర్గం నేడు సమావేశమవుతున్నది.

సింహళ ద్రవ్య సంఘం కూడా గత రాత్రి సమావేశమైనది. ప్రస్తుత పరిస్థితి ఎదుర్కొనడానికి తీసుకొనవలసిన చర్యలను ఈ సంఘమే సిఫారసు చేయవలసి వుంది.

సింహళం కూడా భారత్‌ను అనుసరించి, రూపాయి విలువను తగ్గించగలదని బ్యాంకింగ్ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

భారతదేశపు రూపాయి విలువను తగ్గించడంవల్ల సింహళం తేయాకు ఎగుమతులకు దెబ్బతగులుతుంది. ఎందుచేతనంటే భారత దేశపు తేయాకు ఇప్పుడు చవుక అవుతుంది. దీనితో విదేశీయులు దానినే విక్రయిస్తారు.

కలకత్తా మార్కెట్టుకు సెలవు

కలకత్తా, జూన్ 6: కలకత్తాలోని అన్ని మార్కెట్లను స్టాక్ ఎక్స్ఛేంజీలను నేడు మూసి వేశారు.

రూపాయి విలువ తగ్గింపుపై భక్తవత్సలం వ్యాఖ్య

మద్రాస్, జూన్ 6: రూపాయి విలువ తగ్గింపు నిర్ణయంపై మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం వాస్తవిక పరిస్థితులకనుగుణంగా ఉన్నదని నేటి ఉదయం హర్షం ప్రకటించారు.

ఈ నిర్ణయం ద్వారా కేంద్రం దేశంలో గల ఆర్థిక స్థితిని, అధికారికంగా గుర్తించినట్లయినదని ఆయన అన్నారు. మద్రాసు ఆర్థిక శాఖను కూడా శ్రీ భక్తవత్సలమే చూస్తున్నారు.

రూపాయి విలువ తగ్గింపు నిర్ణయాన్ని పురస్కరించుకొని నేటి ఉదయం శ్రీ భక్తవత్సలం తమ మంత్రివర్గ సహచరులతో చర్చించారు.

ధరల స్థిరీకరణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

దేశంలోని ధరలలో ప్రత్యేకించి పెరుగుదల అక్కరలేదని ఆయన పేర్కొన్నారు.

మరింత ఆర్థిక సంక్షోభం: కె ఎన్. సహాయ్ ప్రకటన

పాట్నా, జూన్ 6: బీహార్ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ కృష్ణనందన్ సహాయ్ ఒక ప్రకటనచేస్తూ ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయడానికి రూపాయి విలువను తగ్గించడం మంచి పద్ధతే అయినప్పటికీ, దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా మన ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరం కావడానికే ఈ చర్య తోడ్పడగలదన్నారు.

మన ఆర్థిక వ్యవస్థ బడ్జెట్ రెండూ కూడా మన అభివృద్ధి ప్రణాళికలలో ముడి పడి వున్నాయని, వీటికోసం మనం ఎన్నో ఋణాలను చేస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పుడు రూపాయి విలువను తగ్గించడంవల్ల మన అప్పులభారం మరింతగా పెరిగి "మాయదారి బరువుగా" తయారవుతుందని ఆయన చెప్పారు.

యువ కాంగ్రెస్‌వాదులవర్గం కార్యదర్శి శ్రీ ధర్మవీరసింహ్మ మాట్లాడుతూ ఆర్థిక పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయకపోయినట్లయితే మారకం విలువ తగ్గింపుకు గల ప్రాముఖ్యం పోతుందన్నారు.

శ్రీ ఎ పి. శర్మ ఆందోళన

భారతీయ రైల్వే సిబ్బంది సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పి. శర్మ (ఎం.పి.) తన ప్రకటనలో ఇలా అన్నారు. "రూపాయ విలువను తగ్గించబోమని ఆర్థికమంత్రి పార్లమెంటు గత సమావేశంలో హామీ నిచ్చారు. కాని నేడు రూపాయి విలువను తగ్గించారు. ఇది ఆశ్చర్యాన్ని ఆందోళనను కల్గిస్తున్నది. సమాజంలోని పేద వర్గాలకు దీనివల్ల దెబ్బ తగులుతుంది. ద్రవ్యోల్బణ దోరణులు పెరుగుతాయి.

'హ్యూ' నగరంలో కట్టుదిట్టాలు

సైగాన్ ప్రభుత్వ చర్య: బౌద్ధులకు హెచ్చరిక

సైగాన్, జూన్ 5: పౌర సంస్థల ప్రతినిధులను కూడా పాలక మండలిలో స్థానం ఏర్పరుస్తామని ప్రకటించిన సైగాన్ సైనిక పాలకులు శ్రీ కావోకీ ఉత్తర ప్రాంతంలో బవుద్ధులు చేస్తున్న అమెరికన్ వ్యతిరేక, సైనిక ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల నణచివేసేటందుకు ప్రత్యేక చర్యలు తీసుకొన్నారు.

ఈ పాలకవర్గంలోని సైన్యాధిపతులు, హ్యూ నగరంలోని వ్యతిరేక ఉద్యమాలను చర్యలను చట్టవిరుద్ధంగా ప్రకటించారు. హ్యూ నగర పోలీసు అధికారిని బర్తరఫ్ చేశారు.

బవుద్ధదేవాలయాలు తిరుగుబాటుదారులకు ఆశ్రయంగా ఉంటాన్ని సహించబోమని బవుద్ధమతాచార్యులను యీ సైన్యాధికారులు హెచ్చరించారు.

ఇది ఇలా ఉండగా 6వ తేదీ వాడు శ్రీ కావోకీ పౌరసంస్థల ప్రతినిధ్యాన్ని కూడా పాలక వర్గంలోనికి తీసుకునేటందుకు జరుపుతున్న నా శీతానికి బవుద్ధులు తమ ప్రతినిధులను పేర్కొనమని ప్రకటించారు. ఈ పాలక మండలిని విస్తరించే కార్యక్రమంలో బవుద్ధ వాయకులు సహకరించబోమని చెల్లడిచేశారు.

ప్రధానమంత్రి ఎన్‌గుయెన్ కావోక్కీ, రాష్ట్రాధినేత అయిన ఎన్‌గుయెన్‌వాన్ థియూలు రాజీనామా చేయాలి అన్న వారి కోరికను కొనసాగించడానికే వారు తీర్మానించుకున్నారు. కాని వారిరువురు గద్దె దిగేటందుకు సమ్మతించలేదు. 10 మంది సైనిక ప్రతినిధులతోపాటు పాలకవర్గంలో పదిమంది పౌర ప్రతినిధులకు స్థానమిస్తామని మాత్రం ప్రకటించారు. ఇంతవరకు ఒక కాథలిక్‌తో సహా నలుగురు ప్రతినిధులు మాత్రం యీ పద్ధతికి అంగీకరించారు.

కోస్తా ఆంధ్రలో వర్షసూచన

మద్రాసు, జూన్ 6—నైరుతి ఋతుపవనం వెనుకూర్ రాష్ట్రంపేసి బలంగా వరుసగా చేస్తూ వున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకటి రెండు ప్రాంతాలలో చిన్న వానలు మొదలు ఉరుములతో కూడిన వోమోన్సూన్ వానల దాకా, కురియవచ్చునని 8 వ తేదీ ఉదయం దాకా వాతావరణ సూచన ఇవ్వబడ్డది.

ఋతుపవనాలు మొత్తం మీద మైసూర్‌లో దక్షిణంగా పోతున్నాయి. మద్రాసులో, కేరళ, ఆంధ్ర ప్రాంతాల కూడా వానలు పడుతున్నాయి. ఆంధ్రలో ఒక్క కోస్తా ప్రాంతంలో మాత్రం వానలు పడుతున్నాయి. చెదురుమదురుగా 7 వ తేదీ సాయంకాలందాకా ఆంధ్రా కోస్తాలో వర్షాలుపడే సూచన లున్నాయి.

సమానంగా అన్ని రాష్ట్రాల అభివృద్ధి

వరంగల్లు సభలో ముఖ్యమంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, జూన్ 5— "దక్షిణాది రాష్ట్రాలు అన్నీ అభివృద్ధి చెందాలని, అన మానత్వాలు తొలగించాలని గంభీరంగా ఉన వ్యాసాలున్నాయి. అందరూ కలసి సమానావేశం అయి సమస్యలు సాకల్యంగా చర్చించి, అందరికీ పనికివచ్చే కార్యక్రమం రూపొందించి అమలు చేయాలి. అప్పుడే ఇతోధిక ఫలితాలు కలుగుతవి" అని నిన్న సాయంకాలం ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

సభకు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ధర్మారెడ్డి, శ్రీ కందుల నోబుల రెడ్డి కూడ ముఖ్యమంత్రి వెంట వున్నారు. ముఖ్యమంత్రి ప్రభృతులకు సీటీ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ టి. ఎస్. మూర్తి, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బుచ్చయ్య స్వాగతం యిచ్చారు.

వివిధ సంఘాలు, ప్రధానంగా ముస్లిం సంస్థలు, విడిపోక్షులు ముఖ్యమంత్రికిసన్మాన పత్రాలు సమర్పించి పూలమాలలు వేశారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో దేశంలో క్లాపు పరిస్థితులు నెలకొనివున్నవనీ, మన రాష్ట్రం లోటు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయవలసి వచ్చిందనీ, ఇది చాలా భారంగా పరిణమించిందనీ అన్నారు. మనం చేత పట్టుకు సహాయం చేస్తున్నాం. "అన్నదాత" అని మనను అప్పుడప్పుడు పొగుడుతున్నారు. కాని మన ప్రాజెక్టుల విషయం వచ్చేసరికి ఎవ్వరూ మాట్లాడటంలేదు. సహాయం చేయవలసిన అవసరం పట్టించుకోవటం లేదు. ఒక్కొక్క ప్రాజెక్టు కోట్లు తినివేస్తున్నది. వీటి పారుదల ప్రాజెక్టుల నిర్మించుకోటం చాల ప్రధానం. కానీ మన పనరులు అన్ని వ్యవసాయిక అవసరాలకే వినియోగిస్తే, ఇతర రంగాలు బాగా దెబ్బతింటవి. మహారాష్ట్ర మద్రాసులలో పల్లెతో మన పారిశ్రామిక ప్రగతి ఏ స్థితిలో వుందో అర్థం అవుతుంది. పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కావాలి. శ్రీశైలం, సీలేరువంటి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు వున్నవి. వీటన్నిటికీ డబ్బు ఎంతో అవసరం. సీలేరు ప్రాజెక్టుకు 16 కోట్ల రూపాయలు ఇప్పటికే ఖర్చయింది. విద్యుచ్ఛక్తి కొరత ఇంకా కొన్ని సంవత్సరాలు వుంటుంది అని ముఖ్యమంత్రి రాష్ట్ర పారిశ్రామిక రంగం ఎదుర్కొనే విద్యుచ్ఛక్తి కొరత గురించి వివరించారు. వరంగల్లు హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం. ఇక్కడ ఎన్నో విద్యాలయాలు వున్నవి. ఇక్కడి పౌరులు రాజకీయ పరిజ్ఞానం కలవారు. ఎప్పుడూ మారుతూవుండే నగరం ఇది.

ఇటువంటివి ఇంకా రాష్ట్రంలో కొన్ని పట్టణాలున్నవి. వాటన్నిటినీ సవిన పద్ధతిలో తిరిగి రూపొందించటం అవసరం. ప్రభుత్వం పాటి అభివృద్ధికి సహాయ పడుతోంది పెరుగుల్లకు రు. 20 లక్షలు ఎంపారు చేయటం జరుగుతోంది. గ్రామాలలోకూడా పాటి కొరత చక్కదిద్దుతోంది. గ్రామీణ రక్షిత మంచినీటి పథకాలకు రు. 8లక్షలు కేటాయించటం జరిగింది.

నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తూవుంటే ఎవరో పురపాలక సంఘాలను విమర్శిస్తూ కరపత్రం వెలువరించారని పురపాలక సంఘ అధికారులు బాధపడవలసిన పని లేదు అని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ నగరానికి భారతదేశ సమగ్ర రూపానికి చిహ్నం అనే బిరుదు ఉన్నది. వివిధ భాషలు మాట్లాడే వారందరికీ మాతృభాష అభివృద్ధికి తగిన రక్షణ అవసరం. అందుకనే ఉర్దూ భాషకు ద్వితీయ అధికార భాష పత్రి పత్తి కల్గించాము.

ఆంధ్రులు బొంబాయిలో 4 లక్షలున్నారు. మధ్యప్రదేశ్‌లో 2 లక్షలున్నారు. ఒరిస్సాలో 1వర లక్షలున్నారు. ఆయారాష్ట్రాలలో మన ఆంధ్ర భాషకు, రక్షణ ఉండాలని మనకు ఉండదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

మనం ఏమిచేసినా, ఏ భావనచేసినా బాటి సమగ్రత, భద్రతలకు అనుగుణంగా వుండాలి. చైనా పాకిస్తాన్ దేశాలనుంచి ప్రమాదం ఇంకా అలాగే వున్నది. పాకిస్తాన్ ఆర్థిక విషయాలపై కేంద్రీకరించి యుద్ధ తంత్రాలను అపివేస్తుందని ఆశించాము. కాని అలా జరగటంలేదు. కాబట్టి మనం సర్వదా ప్రమాదమునకు సిద్ధపడివుండాలి. కాని అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం రానియ కూడదు. యుద్ధ ప్రమాదం వున్న దేశంలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన కూడదు, అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

తమ అభ్యర్థోపన్యాసంలో ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఉర్దూకు రెండవస్థానం ఇవ్వటం అది ముస్లిముల భాష అవడంచేత జరిగిందని కొందరు అనటం పొరపాటని పేర్కొన్నారు. ఆ భాషలో మంచి ప్రవేశం వున్న ముస్లిములు, కాని వారు ఎందరో వున్నారు. ఈ విషయానికి రాజకీయంగాను పాత వరంగాను, తప్పుడు అర్థం కల్పించేవారిని హెచ్చరిస్తున్నానులనిడాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

పారిశ్రామికంగా విశాఖ తరువాత విజయవాడ బాగా అభివృద్ధి చెందుతున్నదని, వరంగల్లు కూడా పారిశ్రామికంగా ముందడుగు వేయాలనీ అన్నారు. ఇక్కడి ప్రజలు పారిశ్రామిక వాటికవలన ప్రయోజనం పొందాలి అన్నారు. ప్రభుత్వ సహకారములో పారిశ్రామిక వేత్తలు సక్రమంగా వినియోగించకుండా వుంటే పారిశ్రామికాభివృద్ధి దెబ్బ తింటుందన్నారు. తేలికగా లాభాలు ఎలా చేసుకోవాలో అని ఆలోచించరాదన్నారు. దిగుమతి పర్మిట్లను, ముడి పదార్థం కోటాలను అమ్మటం ద్వారా లాభం ఆర్జించాలను కోరాదని చెప్పారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బుచ్చయ్య మొదట స్వాగతం ఇస్తూ, నగరంలో నీటి కొరత, రోడ్ల పరిస్థితి వివరించి, పౌర సౌకర్యాలు లభివృద్ధి చేసే నిమిత్తం, తగిన మొత్తాన్ని ఋణాల రూపంలోనో గ్రాంట్ల రూపంలోనో అందచేయవలసిందని ముఖ్యమంత్రిని, ఆర్థిక మంత్రిని అభ్యర్థించారు.

ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి మాట్లాడుతూ, ఈ నగరంలో వివిధ లఘు పరిశ్రమలను నెలకొల్పవలసిందని ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కందుల నోబులరెడ్డి మాట్లాడుతూ, కాకతీయ రాజుల మనతను భావావేశంతో వివరించారు.

శ్రీ బకర్ అలీమిర్జా కూడా మాట్లాడారు.

శ్రీ టి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

రాజనమండలికి కాంగ్రెస్ అభ్యర్థులు

(1 వ పేజీ తరువాయి

చేయటం భాయమని భావించటం జరిగింది. అందువల్ల రేపటి సమావేశంలో ప్రస్తుత సంఘం అయిదుగురు సభ్యులను మాత్రమే ఎన్నిక చేయవలసివుంది. సాంప్రదాయిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. రాజమన్నారు, ఎన్నికల సంఘంలోని మిగతా తొమ్మిది మంది సభ్యులు రేపటి సమావేశానికి హాజరవుతున్నారు. శ్రీ రాజా నేటి ఉదయం విజయనగరం వెళ్లిపోయారు.

మండలికి జరిగే ఈ ఎన్నికలలో పోటీ టికెట్లు కోసం నూటయాభై మందికిపైగా దరఖాస్తులు పెట్టారు. ఇందులో జంట నగరాలకు చెందిన వారు నుప్పయి మంది ఉన్నారు. తమ అభ్యర్థిత్వాలకు మద్దతును ప్రచారం చేసుకుంటూ నేటి ఉదయం పెక్కుమంది ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి నివాసానికి వచ్చారు.

జడ్‌చర్ల నుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యింటికి కూడా పెక్కుమంది తమ తమ అభ్యర్థిత్వాలకు మద్దతునుకోరుతూ రావటం జరిగింది. ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యుల గృహాలకు కూడా నేడు పెక్కుమ